# కర్నూలు | నంద్యాల వార్త

10 ఫిబ్రవరి, 2024 శనివారం పేజీలు 4


## కుల గజ్జి పార్టీ.. కాంగ్రెస్ పార్టీ..!



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగతు లకు నాటికి, నేటికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరే కమని ఓబిసిలకు పూర్తిస్థాయి రిజర్వేషన్లు ఇవ్వలేదని. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని నాటి భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ వ్యతిరేకించారని, ఎస్సీ, ఎస్టీ, బిసిలు రాజకీయంగా ఎదగనివ్వ కుండా నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో కుల గజ్జి ఎక్కువని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. నగరంలోని 46వ వార్డు నరసింహా రెడ్డి నగర్ తన నివాసంలో పాత్రికేయులతో నగరూరు మాట్లాడుతూ దళితులు, గిరిజనులు వెనకబడిన తరగతు లకు కాంగ్రెస్ నాటికి, నేటికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రస్థానంలో ఓబిసిలకు పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వ లేదని, భారత ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బిసిలను ఎవరెస్టు శిఖరాన కూర్చోబెట్టిన ఘనత భారతీయ జనతాపార్టీదే అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతుండడంతో జీర్ణించు కోలేక రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం బాధకరమ న్నారు. ఈకార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీరాములు యదవ్, మైనార్టీ ఓబిసి మోర్చా అధ్యక్షులు ఖాన్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు సిద్దం చేయండి



**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి09, ప్రబాతవార్త:** శ్రీశైలం మహక్షేత్రంలో మార్చి 1 వ తేది నుండి 11 వ తేది వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు పటిష్ట ఏర్పాట్లు సిద్దం చేయాలని నంధ్యాల జిల్లా సర్వోన్నతాదికారి డా. కె. శ్రీనివాసులు జిల్లా ఆదికారులను ఆదేశించారు. ఈక్రమంలో వారు శుక్రవారంనాడు దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూం సమావేశ భవనంలో కర్నూలు, నంద్యాల, ప్రకాశం మరియు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాం, అయా విబాగాల అదికారులతో కలెక్టర్ ఆధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో నంధ్యాల జిల్లా ఎస్.పి రఘువీర్‌రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి. పెద్దిరాజు, మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, డిఆర్‌ఓ పద్మజా, ఆత్మకూరు ఆర్. డి. ఓ యం. దాసు, డిపిఓ మంజులవాణి, తహశీల్దార్ రాజేంద్రసింగ్, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈక్రమంలోనే జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఆయా విబాగాల ఆదికారులందరు తమకు కేటాయించిన బ్రహ్మోత్స వాల పనులన్ని సిబ్బందిని సమన్వయ పరచుకోని శివరాత్రి బ్రహ్మోత్స వాలల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పనులన్ని సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. అదే విదంగా కాలినడకన వచ్చే భక్తులకు మంచీనీరు కొరత లేకుండా పాయింట్ల వారిగా ఉంచి అసొకర్యం లేకుండా చూడడం జరుగుతుందని వ్యాక్యనించారు. ఈక్రమంలోనే విలేఖర్ల సమావేశంలో మాట్లడుతూ ప్రదానంగా క్షేత్రంలో పారిశుధ్యం, ట్రాపిక్ నియంత్రణ, క్యూలైన్ల మొయింటనేన్స్, వారికి దర్శనం కల్పించడం, తదితర వంటివాటిపై...

• వివరాలు 2లో

## ఇచ్చిన మాట ప్రకారం అవరమైతే.. తమ సొంత నిధులతో పూర్తిచేస్తాం..!

**గత తేదేపా ప్రభుత్వ హయాంలో షాదిఖానాను ప్రారంభించామని అయితే ఎన్నికలు సమీపించడంతో దానిని పూర్తి చేయలేకపోవడం జరిగిందన్నారు. కాని 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ముస్లింల పక్షపాతి అని చెప్పకుంటూ షాదిఖానా పనులను గాలికి వదిలేసిందని ఆరోపించారు. కేవలం తాను ప్రారంభించిన షాదిఖానాను పూర్తి చేయకూడదనే ఉద్దేశ్యంతో కక్షసాధింపు చర్యలో భాగంగా షాదిఖానా నిర్మాణ పనులను నిలిపివేయడం జరిగిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. స్థానిక వైకాపా నాయకులు షాదిఖానా నిర్మాణ పనులు పూర్తిచేసి ఉంటే వందలాది ముస్లిం మైనార్టీల పెళ్లిళ్లు జరిగి ఉండేవని ఆయన తెలిపారు.**



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి విలేకరులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత తేదేపా ప్రభుత్వ హయాంలో షాదిఖానాను ప్రారంభించామని అయితే ఎన్నికలు సమీపించడంతో దానిని పూర్తి చేయలేకపోవడం జరిగిందన్నారు. కాని 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ముస్లింల పక్షపాతి అని చెప్పుకుంటూ షాదిఖానా పనులను గాలికి వదిలేసిందని ఆరోపించారు. కేవలం తాను ప్రారంభించిన షాదిఖానాను పూర్తి చేయకూడదనే ఉద్దేశ్యంతో కక్షసాధింపు చర్యలో భాగంగా షాదిఖానా నిర్మాణ పనులను నిలిపివేయడం జరిగిందని విమర్శించారు. ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టాక స్థానిక వైకాపా నాయకులు షాదిఖానా నిర్మాణ పనులు పూర్తిచేసి ఉంటే వందలాది ముస్లిం మైనార్టీల పెళ్లిళ్లు జరిగి ఉండేవని ఆయన తెలిపారు. కాగా షాదిఖానా నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో నా సొంత నిధులతో షాదిఖానా నిర్మాణాన్ని పూర్తిచేసి ముస్లిం సోదరులకు అంకితం చేస్తానని పబ్లిక్ మీటింగ్ పెట్టి తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం పనులు ప్రారంభించి కాంపౌండ్‌వాల్‌ను కూడా నిర్మించామన్నారు. దీన్ని చూసి ఓర్వలేని స్థానిక వైకాపా నాయకులు మా పై అక్రమ కేసులు పెట్టి పోలీసులతో అడ్డుకోవడం చాలా దారుణమన్నారు. కేవలం తమకు ముస్లిం మైనార్టీల నుంచి సానుభూతి వస్తుందని దానిని ఎలాగైనా అడ్డుకోవాలని ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నరన్నారు. ప్రభుత్వ నిధులు రూ. 1.20కోట్లతో బనగానపల్లె, కోవెలకుంట్ల పట్టణాల్లో వైకాపా నాయకులు షాదిఖానాలను నిర్మిస్తామని ముస్లిం మతపెద్దలను అక్కడికి తీసుకువెళ్లి భూమిపూజలు కూడా చేయించారన్నారు. అయితే అవి షాదిఖానాలు అని ముస్లింలను మోసం చేస్తున్నారని కాని అవి కమ్యూనిటీ హాళ్లని ఆయన ఆరోపించారు. ఏది ఏమైనప్పటికి రానున్న ఎన్నికల్లో తేదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడు తాను ఇచ్చిన మాట ప్రకారం షాదిఖానా పనులను పూర్తిచేసి ముస్లిం సోదరులకు అంకితం చేస్తామని ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసింబాబు, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్ తోపాటు తదితర టీడీపీ మైనార్టీ నాయకులు పాల్గొనా న్నరు.

## కోర్టు రోడ్డులో వ్యక్తిపై హత్యయత్నం..!

**: ప్రాణాపాయంతో కర్నూలు వైద్యశాలకు తరలింపు**



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి09 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో అనంతపురం జిల్లాకు చెందిన బుట్ట వీర నారాయణ చెక్‌బౌన్స్ కేసు విషయంలో కోర్టుకు హజరయ్య బయటకు వచ్చి చెట్టు క్రిందా ఉన్న వ్యక్తిపై కురవ ఈరన్న కొబ్బరి బోడాలు కోటే కోడవలితో విచక్షణంగా దాడి చేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివర్లోకి వెళ్లితే అనంతపురం జిల్లా దాదులూరు గ్రామానికి చెందిన బుట్ట వీరనారాయణ, సి బెలగల్ మండలం తూర్పు కాంపాడు గ్రామానికి చెందిన కురువ ఈరన్న అనేవ్యక్తి వారి మద్య డబ్బు సమస్యలు ఉన్నందువల్ల చెక్ బౌన్స్ వేసి కోర్టు అవరణాని వదిలి బయటికి వచ్చిని వ్యక్తిపై దాడి చేశాడు, సంఘటనలో ఉన్న ప్రజలు స్థానిక పోలిసులకు సమాచారం ఇవ్వగా వెంటనే ప్రదేశానికి పోలిసులు చేరుకోని తీవ్రగాయలతో ఉన్న వీర నారాయణని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు, వైద్యులు పరిక్షించగా రక్తస్థావరంతో పాటు తీవ్రగాయాలు అయ్యాయిని వెంటనే మెరుగైనా వెద్యశాలకు తరలించారు, అదేవిధంగా కురువ ఈరన్న ఆయుదంతో పట్టణ పోలిసు స్టేషన్‌లో లోంగిపోయాడు కత్తి, సెల్‌ఫోను పోలిసులు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో హత్యయత్నలతో జరుగుతున్న సంఘటనలును చూసి పట్టణంలో భయదోళనలతో ఎమి జరుగుతుంది శాంతి భద్రతులు క్షిణించాయాంటు ప్రజలు చర్చికుంటున్నారు. అధికారులు వీటపైనా ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## జగన్.. రాష్ట్రాన్ని మరింత దివాలాతీయించేందుకు నీవు సిద్దమా

**- ప్రజలు నిన్ను సాగనంపేందుకు సంసిద్దంగా ఉన్నారు - ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**



**బేతంచెర్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని ఇప్పటికే దివాలాతీయించిన జగన్ మరింత దివాలా తీయించేందుకు నీవు సిద్దమైన ప్రజలు మాత్రం నిన్ను ఇంటికి సాగనంపేందుకు సంసిద్దుల య్యారన్న విషయాన్ని గుర్తించాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హితవు పలికారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని 8వ వార్డు నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఉన్నం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అధ్యక్షతన జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సిద్దమని అంటున్నారని దేనికి ఆయన సిద్దమో చెప్పాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని దివాలాతీయించిన మీరు మరింత దివాలా తీయించేందుకు సిద్దమా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సైకో అయిన నిన్ను సాగనంపేందుకు సంసిద్దులయ్యారన్నది గుర్తేరగలని హితవు పలికారు. అధికారం చేపట్టి నాటి నుండి రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు పెంచి మధ్యతరగతి వర్గాల నడ్డి విరిచారన్నారు. అలాగే నిత్యం దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయించిన ఘనత నీకే దక్కుతుందన్నారు. పరదాల చాటున పాలన కొనసాగిస్తూ పైశాచికానందం పొందుతున్నారు. ఈ పిచ్చి తుగ్లక్‌ను రానున్న ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నది గుర్తించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ...

2లో

## ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి కర్నూలుకు రాక

**- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ**



**కర్నూలు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 15వ తేదిన కర్నూలుకు రానున్న సందర్భంగా జిల్లా కలెక్టరు డా. జి సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, ఎమ్మిగనూరు శాసన సభ్యులు చెన్నకేశవరెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరు, ఎస్పీ, ఎమ్మిగనూరు శాసన సభ్యులు, మున్సిపల్ కమిషనర్ భార్గవ్‌తేజ, బళ్లారి రోడ్డులోని కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఫిబ్రవరి 15న ఎమ్మిగనూరు శాసన సభ్యులు మనవడు పవన్ కళ్యాణ్‌రెడ్డి వివాహామునకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో ఆ పర్యటకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ, కర్నూలు ఆర్‌డిఓ, విద్యుత్, ఆరోగ్యశాఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘరానా మోసం..!

**: మహిళ బంగారు చైన్ దొంగలించిన గుర్తుతెలియని వ్యక్తులు**



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి09 ప్రభాతవార్త:** ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను టార్గెట్ చేసుకోని మత్తు మందు ఇచ్చి దుండగులు రెచ్చిపోయారు. ఎమ్మిగనూరు పట్టణంలో లక్ష్మిపేట కాలనీలో ఓ మహిళకు మాయమాటలు చెప్పి మత్తు మందు ఇచ్చి మోడలో ఉన్న నాలుగు తులాల బంగారు చైన్ ఎత్తుకెళ్లిన ఘరనా మెసగాలు. వివర్లోకి వెళ్లితే పట్టణంలో లక్ష్మిపేట కాలనీలో మగ్గం వేసుకోని జీవనం సాగిస్తున్న ఉమాదేవి ఇంటికి ఇద్దరు వ్యక్తులు వచ్చి మీ ఇంటి టైల్స్‌ను శుభ్రం చేస్తమని ఉమాదేవిని నమ్మించి ఒక తెలుపు రంగులో ఉన్న ఓ పౌడర్‌ను ఉమాదేవి చేతికి అందించారు, అది చేతిలోకి తీసుకున్న వెంటనే ఉమాదేవి మత్తులోకి జారిపోయింది, వెంటనే ఇద్దరు దోంగలు మహిళ మెడలో ఉన్న నాలుగు తులాల మంగలసూత్రం చైన్‌తోపాటు, మరో తులం ఉన్న చిన్న చైన్‌ను కట్ చేసి ఎతుకోని వెళ్లినట్లు బాదితరాలు తెలిపింది. ఉమాదేవికు మెలుకువ వచ్చేసరికి ఆమో మేడలో ఉన్న బంగారు కనపడకపోయేసరికి వెంటనే భర్తకు ఈరన్నకు సమాచారం ఇవ్వగా ఇద్దరు దొంగలు వచ్చి మాయమాటాలు చెప్పి బంగారు చైను దోంగలించుకోన్నారని పట్టణ పోలిసులకు ఫిర్యాదు చేశారు, వెంటనే సంఘటన స్థలంలో పోలిసులు పరిశీలించి కేసునమోదు చేసుకోన్నారు. ఒక పక్క దోంగలు, మరోపక్క హత్యహత్నలుతో పట్టణంలోని ప్రజలు ఉక్కిరిబికిరితో జీవనం గడుపుతున్నారు. ఇప్పటికైనా అధికారలు ప్రత్యేక చోరవా తీసుకోని పట్టిష్టి భద్రతతో పట్టణంలో గస్తి నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## మాధవ ప్రీతీకరం.. మాఘ మాసం..!



- మాఘమాసం.. పుణ్య స్నానాలకు ఆవాసం..
- ఆదిత్యుడు అరుదెంచే వేళ.. ప్రకృతి పరిమళించే హేళ..
- నేటి నుండి ప్రారంభమైన మాఘమాసోత్సవాలు..

**"ప్రాత: స్నానం కరోమ్యద్య మాఘే పాప వినాశానం !!!.. అనే ఒక సంస్కృత కవి పేర్కొన్నారు.. మాఘ మాసం తెలుగు సంవత్సరంలో పదకొండవ నెల.. చంద్రుడు మఖ నక్షత్రంతో కూడుకున్న మాసం కాబట్టి ఇది మాఘమాసం అయింది.. ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే ఈ మాసం విష్ణుమూర్తికి ప్రీతిప్రధమైనది"...**

**కోసిగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మాఘం అంటే .. యజ్ఞ.. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్టమైనదిగా భావిస్తారు.. మాఘమాసం మొత్తంగా మాఘ స్నానం పవిత్రస్నానంగా భావిస్తారు.. పాపరాహిత్యం కోసం నదీస్నానాలు చేయడం మాఘమాస సాంప్రదాయంగా ఆది నుంచి వస్తోంది.. మాఘ స్నాన మహత్యాన్ని, విశేషాన్ని బ్రహ్మాండ పురాణంలో చెప్పబడింది.. హిందూ సాంప్రదాయ ప్రకారం ప్రతి మాసానికి ఓ విశిష్టత ఉంది.. ప్రతిదీ పవిత్రమైనదని ఒక్కొ దానికి ఒక్కొ ప్రత్యేకత .. చాంద్రమానం ప్రకారం ఈ 11వ మాసమైన మాఘమాసం నేడు శనివారం నుండి ఆరంభమయింది.. కార్తీకమాసంలో దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉందో ఈ మాఘ మాసంలో కూడా స్నానానికి అంతే ప్రాముఖ్యత ఉందని హిందూ సాంప్రదాయ పెద్దల నానుడి.. ఈ మాఘ మాసంలోనే ఆ పరమేశ్వరుడు లింగ రూపం ధరిస్తాడని ప్రతీతి.. అలాగే చదువులకు మూలమైన సరస్వతి జన్మించింది కూడా ఈ మాఘ మాసంలోని వసంత పంచమి రోజేనని గ్రంధాలు చెబుతున్నాయి.. అంతేగాకుండా ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడు సంచారానికి బయలుదేరుతాడని అని అంటారు.. ఇదే నెలలో రథ సప్తమి కూడా వస్తుంది.. మాఘ మాసంలో పుణ్య స్నానాలకు ప్రాముఖ్యత ఉంది.. సూర్య భగవానుడు ఉండు సమయంలో చేసే స్నానాలకు విశేషం ఉంది.. ఆ జలంలో హరి పరిపూర్ణుడై, ఉండడంతో ఆయన కృపకు పాత్రులు అవుతారని తెలుపుతున్నారు.. ఈ మాఘ మాసంలో వేకువజామునే లేచి స్నానం ఆచరించడం ప్రధానం.. "దు:ఖ దారిద్ర్యనాశాయ.. శ్రీవిష్ణోస్తోష నాయాచ ప్రాత: స్నానంకరోమ్యద్య మాఘే పాప వినాశనం" అనే శ్లోకాన్ని పఠిస్తూ స్మరిస్తూ నదుల్లో గానీ, చెరువుల్లో గానీ, బావుల్లో గానీ స్నానం చేయడం విశేషం.. ఈ ప్రదేశంలో కాకుండా కనీసం ఇంట్లో స్నానం చేస్తున్నప్పుడు పుణ్య నదులు తలుచు కుంటూ స్నానమాచరించాలి.. అనంతరం స్నానం చేసిన తరువాత ఆలయానికి వెళ్లాలి..

2లో

## ప్రతి విద్యార్థి చేత అల్బెండజోల్ మాత్రను మింగించండి

**- జిల్లా కలెక్టరు డా. కె శ్రీనివాసులు**



**నంద్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి విద్యార్థి చేత అల్బెండజోల్ మాత్రను మింగించి చిన్నారుల ఆరోగ్యాన్ని సంరక్షించాలని జిల్లా కలెక్టరు డా. కె. శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం శ్రీశైలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించి 1-19 సంవత్సరాలలోపు పిల్లలందరిచేత అల్బెండజోల్ టాబ్లెట్స్‌ను మింగిస్తున్నామన్నారు. జిల్లాలోని కళాశాలలు, పాఠశాలల్లో మొత్తం 4,11,270 మంది పిల్లల ఉన్నట్లు గుర్తించామని, అంగన్‌వాడీలు, పాఠశాలల ఉపాధ్యాయులు పిల్లందరిచేత అల్బెండజోల్ మాత్రలు మింగించాలన్నారు. 1-2 సంవత్సరాల వయసు గల చిన్నారులకు సగం మాత్ర మెత్తగా నూరి తల్లిపాలతో కలిపి చెంచా ద్వారా ఇవ్వాలన్నారు. 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలకు మధ్యాహ్న భోజనం తరువాత ఒకమాత్రను పూర్తిగా చప్పరించి నమిలి మింగించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలకు గైర్హాజరయిన విద్యార్థులకు ఈనెల 16వ తేది మాప్ అఫ్ రౌండ్‌లో మాత్ర వేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టరు అదేశించారు. అనంతరం విద్యార్థుల చేత అల్బెండజోల్ మాత్రలను మింగించారు. డిఎంహెచ్‌ఓ డా. వెంకట రమణ, డిసిహెచ్‌ఎస్ డా. జఫరుల్లా, పిహెచ్‌సి మెడికల్ అఫీసర్ డా. షహనాజీ, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికశాఖ ఆధ్వర్యంలో వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**నంద్యాల, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** నంద్యాల పురపాలక కార్యాలయంలోని జిల్లా కార్మికశాఖ కార్యాలయంలో వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్మికశాఖ సహాయ కమిషనర్ ఎన్. బషీరున్నీసా బేగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి రాధారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పోలీసుశాఖ, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు పలు స్వచ్ఛంద సంస్థలకు వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన కల్పించారు. అనంతరం సహాయ కమిషనర్ బషీరున్నీసా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వెట్టి చాకిరిని ప్రోత్సహిస్తున్న యాజమాన్యంపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎండీఓ కార్యాలయ ఏఓ పాషాతో పాటు ఇతర శాఖల అధికారులు, మదర్ సొసైటీ, వరల్డ్ విజన్, బర్డ్స్ సంస్థ ప్రతినిధులు రామారావు, తిరుమలరావు, ఇన్నయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా పార్టీ అంటే పిచ్చితనం..!

**- తెలుగు తమ్ముళ్లే నా కుటుంబం..**
**- భావోద్వేగంతో ఆదోని తెదేపా భాద్యులు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**



**ఆదోని, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీనే నమ్ముకుని ఉన్నా పార్టీ అంటే నాకు పిచ్చితనం.. నేను ఆస్తులను సంపాదించుకోలేదు.. తెలుగు తమ్ముళ్ల ప్రేమను సంపాదించుకున్నా.. నా కుటుంబం.. మీ కుటుంబం.. మీ కుటుంబమే నా కుటుంబం అంటూ ఆదోని తెదేపా భాద్యులు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు భావోద్వేగంతో కన్నీటి పర్యాంతమయ్యారు. శుక్రవారం జెబి ఫంక్షన్ హాల్ నందు జయహో బిసి సభను మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆద్వర్యంలో రాష్ట్ర బిసి సాధికార మెంబర్ అరెకల్ రామకృష్ణ అధ్యక్షతన వేలమంది బిసిల గొంతుకలతో ఈ కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా పలువురు బిసి నాయకులు మాట్లాడుతూ బిసిల పేరుతో ఈ వైకాపా ప్రభుత్వం వారి కార్యకర్తలకు పదవులు అందచేసి చైర్మన్ పోస్టులు ఇచ్చి జీతాలు ఇస్తుంది కానీ బిసి సామాజిక వర్గాలకు సంబంధించిన నిధులు ప్రోత్సాహకాలు ఇవ్వకుండ నాలుగున్నరేళ్ల పబ్బం గడిపిందన్నారు. ఈసారి జగన్ ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కేసి ఆదోనిలో, రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం జెండా ఎగరేసి తీరుతాం అని శపథం చేశారు. మీనాక్షి మాట్లాడుతూ ఇన్నేళ్లుగా నేను రాజకీయంగా నిలిచింది నా సామాజిక ఓట్లతో కాదు నా బడుగు, బలహీన వర్గాల తెలుగుతమ్ముళ్ల దీవెనలతో వారి ఆశీస్సులతో గెలుపొందానన్నారు. అందుకే నేను నా కుటుంబంలో ఏ ఒక్కరికి పదవులు ఇవ్వలేదని కనీసం నా కొడుకుకి కూడా ఏ హోదా కల్పించలేదన్నారు. నాకు నా తెలుగుతమ్ముళ్లే ముఖ్యమన్నారు. నాకు ఎంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయో అందరికీ తెలుసు అయినా నన్ను మీరు విడవకుండ నా వెన్నంటి ఉండి నడిపిస్తున్నారన్నారు. కొంతమంది పనికట్టుకుని ప్రచారం చేస్తున్నారు మీనాక్షికి వయసు అయిపోయిందని సరిగ్గా నిలబడలేరని చెబుతున్నారు నా కార్యకర్తల కోసం.. నా తెలుగు తమ్ముళ్ల కోసం ఇంకా పదేళ్లయినా నిలబడి ఎన్నికల బరిలో కలపడతానంటూ సవాల్ విసిరారు. రాజకీయాలలో అందరు ఆస్తులు సంపాదించుకుంటే నేను నా తెలుగుదేశం నుండి ఆప్తులను సంపాదించుకున్నానంటూ కన్నీటి పర్యాంతమయ్యారు. ఆదోని నుండి పోటీలో ఎందరు ఉన్నా..? అధిష్టానం ఏంటో నాకు తెలుసు.. నేనేంటో అధిష్టానానికి తెలుసు.. అంటూ టికెట్ వచ్చేది మనకే.. ఆదోనిలో గెలిచేది మనమే.. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం జెండా ఎగరేసి తీరుదాం సైకో పాలన నుండి మన రాష్ట్రాన్ని కాపాడుకుందామంటూ కార్యకర్తలకు ఉత్సాహం ఉరకలేసేలా తెలుగుతమ్ముళ్లనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు సత్రం రామకృష్ణ, బిసి రాష్ట్ర నాయకులు తిమ్మప్ప, కౌన్సిలర్ పార్వతి, మాజీ జడ్పిటిసి బత్తిన వెంకటరాముడు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి పాడేగల్ అయ్యన్న, టిఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ మల్లికార్జున, తెదేపా బిసి సంఘం నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మాధవ ప్రీతీకరం..మాఘ మాసం..!

(మొదటి పేజీ తరువాయి ) : అక్కడ శివాలయంలో నువ్వుల నూనెతో దీపాలను వెలిగిస్తే దోష పరిహారం పోతుందని పెద్దల నమ్మకం... ఈ మాసంలోని ఆదివారాలు సూర్య ఆరాధనకు ఎంతో ఉత్కృష్టమైనదని చెప్పవచ్చు.. మాఘమాసంలో సూర్యుడుకి అర్ఘ్యం ఇవ్వాలి.. ఉపనయనం పూర్తయిన వారు మంత్రంతో అర్ఘ్యం ఇస్తారు.. ఉపశమనం కాని పక్షంలో ప్రతి ఒక్కరు సూర్యోదయ సమయంలో సూర్యున్ని చూస్తూ సూర్య నామాలు చెబుతూ అర్ఘ్యం ఇచ్చుకోవాలి.. కనీసం ప్రతి ఆదివారం తప్పనిసరిగా, సూర్యోదయ సమయంలో సూర్యుడిని ఆదిత్య హృదయంతో పఠించడం వల్ల అన్ని అనారోగ్యాలు నశిస్తాయని శాస్త్రవచనం.. ఈ నెలలోనే శుక్లపక్ష తృతీయ నాడు బెల్లం పప్పులను బ్రాహ్మణుడికి దానం చేయాల్సి ఉంటుంది..ఈ మాసంలో రథసప్తమి రోజుతో పాటు పంచమి వర చతుర్ధశి, వరుణ షష్టి, భీష్మఏకాదశి, మాఘపూర్ణిమ, విశేషమైన రోజులు వస్తాయి..

**మాఘమాసం విశిష్టత:**
అఘం అనే పదానికి సంస్కృతంలో పాపం అని అర్థం.. మాఘం అంటే పాపాలను నశింప చేసేది అని అర్థం.. అందుకే మాసాలలో మాఘమాసం ప్రత్యేకమైన విశిష్టతను సంతరిచుకుంది.. ఈ మాసం మాధవ ప్రతీకరం.. శివుడు, విష్ణువు, గణపతి, దేవి, సూర్యడు తదితర దేవతల పంచాయతన పూజలు, వ్రతాలు కూడా ఈమాసంలో జరుగుతాయి.. మాఘమాసంలో ముఖ్యంగా సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పటి నుండి ఉదయకాలపు స్నానాలు చేయటం ఓ విధి.. ఈ మాసంలో ఉదయాన్నే దీపారాధన, నువ్వులతో హోమం, నువ్వుల దానం, నువ్వుల భక్ష్యం లాంటివి ముఖ్యమైనవి.. మాఘమాసంలో శుద్ధ విదియనాడు బెల్లం, ఉప్పు దానం చేయటం, మాఘమాసంలో ఎన్నెన్నో వ్రతాలు, పర్వదినాలు, వివిధ దేవతలను ఉద్దేశించి జరుపుకోవటం భక్తుల భక్తి పారవశ్యత కనిపిస్తోంది.. అందుకే ఈ మాసానికి తొలినాళ్ల నుండి అంత విశిష్టత ఉందని చెప్పవచ్చు..ఈ మాసంలో వచ్చే ముఖ్యమైన తిథిపక్ష చవితి దీనిని తిల చతుర్థి అంటారు.. దీన్నే కుంద చతుర్థి అని కూడా పిలుస్తారు.. నువ్వులను తింటారు కాబట్టి నువ్వులతో లడ్డులు చేసి పంచిపెడుతారు.. దుండి రాజునుద్దేశించి వ్రతం పూజ చేస్తారు.. దుండిని ఈ విధంగా పూజించడం వలన దేవతల చేత పూజలందుకుంటారని కాశీ ఖండం గ్రంథంలో చెప్పబడిందని పురోహితులు తెలుపుతున్నారు.. సాయంకాలం చతుర్థి ఉంటే మరింత ఉత్తమం.. ఈ మాసాన్ని కుంభమాసం అని కూడ వ్యవహారిస్తారని, కొందరు ఈ నెల రోజుల పాటు ముల్లంగి దుంపను తినరని పెద్దలు చెబుతున్నారు..

# జగన్.. రాష్ట్రాన్ని మరింత దివాలాతీయించేందుకు నీవు సిద్దమా..!

(మొదటి పేజీ తరువాయి ) : నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య,సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్,రాష్ట్ర ఎసీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్,క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు,ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబెన్,నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమలనాయుడు, మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్, బుగ్గానిపల్లె రమేష్,మాదినేని నారాయణస్వామి, కౌన్సిలర్లు రామాంజనేయులు, రామ గోపాల్, నంద్యాల మధు,రామ్మూర్తి,నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశీ కృష్ణ,బీసీసెల్ అధ్యక్షులు చంద్ర,టైలర్ రాముడు, నాగేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి, వెంకటేశ్వరగౌడ్,లోకేష్ గౌడ్,ఆవుల రామకృష్ణ,జీవన్ చౌదరి,కానాల అంజి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో నులిపురుగుల రక్షణ పొందుదాం

**నందికొట్కూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** వ్యతిగత పరిశుభ్రతతో నులిపురుగుల నివారణ పొందుదామని ప్రధానోపాధ్యాయులు సలీం, హెల్త్ సెక్రటరీ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం కోట ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతు 1నుండి 19 సంవత్సరాల పిల్లలకు 400గ్రాముల అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, ప్రదానంగా గోర్లను కత్తిరించుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, బోజనానికి ముందు చేతులను సబ్బుతో కడుగుకోవాలని, శుభ్రమైన నీటిని త్రాగాలని, కాళ్ళకు చెప్పులు ధరించాలని పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం 250 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శారదమ్మ, లలితమ్మ,సాలమ్మ, ఆశా వర్కర్ లక్ష్మీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంకాళమ్మవారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి09,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ,కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం,హరిద్రోదకం,కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం ,విశేషఅభిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి ) : ప్రత్యేక శ్రద్ద కనబరచడం జరుగుతుందని చెప్పారు.అదే విధంగా శ్రీశైలంకు రోజుకు ఒక లక్షమంది భక్తులు దర్శనంనకు వచ్చిన వారిని సంతృప్తి పరిచే విధంగా ఏర్పాట్లును చేసుకోవడం జరుగుతుందని చెప్పారు.గత ఏడాది కంటే ఏర్పాట్లు మిన్నగా చేయడం జరుగుతుందని తెలి పారు. ఈక్రమంలోనే క్షేత్రపరిది లో తినుబండారాలు విక్రయాలపై సరియైన ధరలు నిర్ణయించి భక్తునికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చేస్తామని అన్నారు. భక్తులు బ్రహ్మోత్సవాలకు తరలివచ్చేటప్పుడు తమ వెంట పెక్ బాటిళ్లను వెంట తెచ్చుకోవాలని ప్లాస్టిక్ మరింత ఎక్కవగా ఉపయేగించకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచినీరు వాటర్ ప్లాంట్స్ వద్ద కాలినడకన వచ్చే భక్తులకు అన్ని చోట్ల మంచినీటి వసతిని ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.అదే విధంగా శ్రీశైలం అంతా ఘాటు రోడ్డు కాబట్టి బస్సుడ్రైవర్లు అనుభవం కలిగిన వారిని తీసుకురావడం జరుగుతుందని పేర్కన్నారు.శ్రీశైలంకు చేరుకున్న భక్తులకు అన్నిచోట్ల సైన్‌బోర్డులను ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ దర్శనంకు వెళ్లేటట్లు చేయడం జరుగుతుందని అన్నారు.భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో అందరు కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు.అదే విధంగా జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి మాట్లడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చెసుకోకుండా శాంతిబద్రతల పరిరక్షణకు పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.పోలీస్ యంత్రాంగానికి అన్నిశాఖల అదికారులు సహకరించాలని అన్నారు.సమావేశ అనంతరం కలెక్టర్,ఎస్పి,ఇతర అదికారులు క్షేత్రంలో జరుగుతున్న ఏర్పాట్లపై కలియతిరిగారు.

# గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**బేతంచెర్ల,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ ప్రీతమ్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో రాత్రి బస కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ఎస్ఐ శివశంకర్ నాయక్‌తో కలిసి సీఐ గ్రామంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలతో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడినా,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.దీనిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ఎలాంటి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రవర్తించాలని సూచించారు.అలాగే రోడ్డు ప్రమాదాలు,సైబర్ మోసాలు,బాలబాలికల పై జరిగే నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు హెడ్‌కానిస్టేబుల్ తిరుపాల్ నాయక్,కానిస్టేబుల్ బాల ఉసేన్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాలకే స్పెషలిస్టు డాక్టర్ల సేవలు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని గ్రామాల ప్రజల వద్దకే స్పెషలిస్టు డాక్టర్లు సేవలు అందించడమే జగనన్న ఆరోగ్యసురక్ష ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీడిఓ వెంకటరమణారెడ్డి, ఎర్రగుంట్ల పిహెచ్‌సి మెడికల్ అఫీసర్ డా.ఎస్ షబ్బీర్ వలి తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ పరిధిలోని నల్లగట్ల హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్యసురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు. సుమారు 400 మందికి రక్తపరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించి మందులు పంచారు. ముందుగా నంద్యాల నుండి వచ్చిన స్పెషలిస్టు డాక్టర్లు జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్ డా.రాము, గైనకాలజిస్టు డా.నర్మదాలు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించి వైద్యసేవలు అందించారు. మెడికల్ అఫీసర్ డా.షబ్బీర్ వలి వైద్యసిబ్బంది వైద్య సేవలు అందించారు. ఎఫ్‌డిపి నోడల్ అఫీసరు డా.జగదీష్ చంద్రారెడ్డి జగనన్న ఆరోగ్యసురక్ష కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మెడికల్ అఫీసర్ షబ్బీర్ వలి నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రలను స్కూల్ పిల్లలకు అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, పంచాయితీ సెక్రెటరీ గంగాధర్‌రెడ్డి, స్కూల్ హెచ్ఎం భార్గవరామయ్య, కమ్యూనిటి హెల్త్ అఫీసర్ డి బాబు, సూపర్‌వైజర్ స్టాఫ్, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మన జీవన విధానమే మన దేశానికి ప్రాణశక్తి

**గడివేముల, ఫిబ్రవరి09, ప్రభాతవార్త;** మన జీవన విధానమే మన దేశానికి ప్రాణశక్తి అని, సత్యం, ధర్మం మూల స్తంభాలుగా ఉన్న మన భారతీయ జీవన విధానం మీదనే మన దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని, మన ప్రాణశక్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లువెంకటరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం టీటీడీ దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ రామాలయంలో గతనాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాల అనంతరం నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు.ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు చెంచు రామ్మోహన్‌రావు, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, అర్చకులు చెన్నకేశవయ్య, కృష్ణమూర్తి, ప్రధానాచార్యులు యం.రామేశ్వరరావు, డీలర్ శ్రీనివాసులు, భజన మండలి అధ్యక్షులు బాలవీరాంజనేయులు, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి, భజన మండలి సభ్యులు ఈడిగ అచెన్న, దేశం సంజీవరెడ్డి, దేశంనాగేశ్వరరెడ్డి, గాండ్ల నాగేశ్వరరావు, బిడుదూరి నాగేశ్వరరెడ్డి, దుబ్బా రామచంద్రారెడ్డి, దాశి నాగిరెడ్డి, షణ్ముఖసాయి, ఈపూరి లక్ష్మీనారాయణ, ఎన్.వెంకటేశ్వర్లుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి09, ప్రభాతవార్త;** స్థానిక ఫెయిత్ హోమ్ ఫర్ చిల్రన్‌స ఆపరేషన్ ఎక్విప్ ఇండియా వారు శుక్రవారం ఒక రోజు దివ్యాంగుల సేవా శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫెయిత్ హోం డైరెక్టర్ మరియు ఫౌండర్ డా.డేనియల్ ప్రేమ్‌కుమార్ అధ్యక్షత వహించారు. హుబ్లీ నుంచి వచ్చిన ఆంతోనీ బ్యారి, శిల్ప బ్యారిలు మాట్లాడారు. దివ్యాంగుల పట్ల ఎలా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. దివ్యాంగుల సేవా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఇతర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# భారీ వాహనాలను అనుమతించరాదు

**గడివేముల, ఫిబ్రవరి09, ప్రభాతవార్త;** గడివేములలోనికి జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన భారీ వాహనాలను అనుమతించరాదని నంద్యాల ఆర్టీఓ మల్లికార్జునరెడ్డికి ప్రజా సంఘాల నాయకులు విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు రాజునాయుడు, షేక్‌రియాజ్, రవీంద్రనాయక్, నాగ నవీన్, ఖాదర్‌బాషా తదితరులు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన భారీ వాహనాల ప్రమాదంలో మృతిచెందిన ఐదు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఫ్యాక్టరీనే చెల్లించాలన్నారు. జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ సమస్యలపైఈనెల 12వ తేదీన హలో యువత ఛలో జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. గడివేముల ప్రజలు, యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# ఆధ్యాత్మిక విలువలు కలిగిన విద్యను నేర్చుకోవాలి

**నందికొట్కూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** విద్యార్థులు చిన్నప్పటి నుండే ఆధ్యాత్మిక విలువలు కలిగిన విద్యను నేర్చుకోవాలని ఇస్కాన్ ప్రతినిధి కీర్తిరాజ్ ప్రభు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని స్కాలర్స్ స్కూల్ నందు శ్రీనారద ముని భక్త బృందం వారి ఆధ్వర్యంలో భగవద్గీత యధార్థతం ప్రవచనం నిర్వహించారు. ఇందులో భాగంగా భగవద్గీత ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలి

**ఆస్పరి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచాలని చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం చలో విజయవాడకు వెళ్లే ఆశాకార్యకర్తలపై కేసులు పెట్టిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేయాలని సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు,ఆశా కార్యకర్తల యూనియన్ సంఘం జిల్లా నాయకురాలు దస్తగిరమ్మలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ 2019లో పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం జీతాలు పెంచాలని చలో విజయవాడ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఈ కార్యక్రమానికి తరలివెళ్తున్న ఆశాకార్యకర్తలను గృహనిర్బంధం,అక్కడికి వెళ్లిన వారిని అరెస్టు చేయడం,కేసులు పెట్టడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి,ఆశా కార్యకర్తలు రాజేశ్వరి,భువనేశ్వరి,శారదమ్మ,రాధా తదితరులు పాల్గొన్నారు.

# విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి09,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిసూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

# ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**మంత్రాలయం.ఫిబ్రవరి 9,ప్రపభాతవార్త:** రాష్ట్రంలో ఆశావర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశావర్కర్లకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నట్లు తెలిపారు.ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు.అలాగే ప్రభుత్వ సెలవులను మంజూరు చేయాలన్నారు.రూ.10 లక్షల గ్రూపు ఇనూరెన్స సౌకర్యం కల్పించాలన్నారు.మృతి చెందినవారికి తక్షణ సహాయం కింద రూ.20,000 ఇవ్వాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంజి,జక్కరయ్య అశావర్కర్ల అధ్యక్షురాలు రాధమ్మ,కార్యదర్శి పుష్పలత కార్యకర్తలు రాజేశ్వరి,రంగమ్మ,సలోమి,సుజాత,ప్రవీణ,పద్మ,ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు ఇవ్వకపోతే గ్రామాలు అభివృద్ధి ఎలా జరుగుతాయి..!

**ఆస్పరి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోతే గ్రామాలు అభివృద్ధి ఎలా జరుగుతాయని తెదేపా ఎంపిటిసిలు తంగరడోన నరసప్ప,హలిగేర రహంతుల్లా,బనవనూరు ప్రభావతమ్మ, వీణారెడ్డి,సర్పంచ్ అంజినయ్య,శ్యామలమ్మలు ప్రశ్నించారు. శుక్రవారం తెదేపా సర్పంచ్‌లు,ఎంపిటిసిలు స్థానిక బస్టాండ్ నుండి ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్లి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పంచాయతీలకు ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటే గ్రామాలలో ఎలా అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సభలలో అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిందని వారు ప్రశ్నించారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ఆస్పరి మండలంలోని 33 గ్రామాలున్నాయని ఈ ఆస్పరి మండలానికి పత్తికొండ మండలం పందికోన జలాశయం నుంచి తాగు,సాగునీరందించాలని డిమాండ్ చేశారు. గూళ్యం దగ్గర నిర్మించే వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిలకు పెంచి ఆస్పరి మండలానికి తాగు,సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. వలసలు వెళ్లకుండ గ్రామాల్లో పని కల్పించి సరైన వేతనం ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం స్వాహా చేయకుండ తక్షణమే నిధులు విడుదల చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. అనంతరం ఎంపిడిఓ లక్ష్మీనారాయణ,జడ్‌పిటిసి దొరబాబు, ఎంపిపి సుంకర ఉమాదేవిలకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మనోహర్‌రెడ్డి,హనుమంతరెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి09, ప్రభాతవార్త;** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు శుక్రవారం మండల న్యాయ సేవాధిఆర సంస్థ వారు ఆదోని పట్టణంలోని లేబర్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా మార్కెట్‌యార్డులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్లు ఎ.రాజేష్‌కుమార్, యు.సుబ్బన్న, లేబర్ ఆఫీసంర సురేందర్‌లు పాల్గొని మాట్లాడారు. కార్మికులు న్యాయపరమైన హక్కుల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. కార్మికుల హక్కులపై పోరాడాలని, న్యాయాన్ని పొందాలని సూచించారు. తగిన న్యాయ సలహాలను వారు తెలియజేశారు.

# వైభవంగా అమావాస్య పూజలు

**పత్తికొండ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** పట్టణంలో కర్నూలు రోడ్డులో కొలువైన శ్రీ అభయాంజనేయస్వామి శుక్రవారం అమావాస్య పూజలు అందుకున్నాడు. అర్చకుడు రవి శ్రీ అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలాభిషేకం,సహస్రనామార్చన,పంచామృతాభిషేకం తదితర పూజలు చేశారు. అమావాస్య సందర్బంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మద్యాహ్యం ఐకెపి విబికె పురుషోత్తం,కృష్ణవేణి దంపతులకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరవ్వాలి



**గడివేముల, ఫిబ్రవరి09, ప్రభాతవార్త;** విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరవ్వాలని ఎంఈఓ విమల వసుంధరదేవి అన్నారు. ఈ మేరకు శుక్రవారం గడివేములలోని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ విమల వసుంధరదేవి మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరూ పాఠశాలలో నమోదు అవ్వాలని, అలా నమోదైన విద్యార్థులందరూ ప్రతిరోజూపాఠశాలకు హాజరవ్వాలన్నారు. విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేలా ప్రతి హెచ్ఎం, ఉపాధ్యాయులు, సచివాలయ సంక్షేమ విద్యా సహాయకులు, వలంటీర్లు కృషి చేయాలన్నారు. దీని వల్ల విద్యార్థులకు అమ్మ ఒడి, జగనన్న విద్యాకానుక లాంటి పథకాలు లబ్ధి పొందారని, అలాగే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి గుడ్లు, చిక్కీల వివరాలను ఆన్‌లైన్ లో యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. విద్యార్థులకురుచికరమైన భోజనం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల హెచ్ఎంలు, సచివాలయ సంక్షేమ విద్యా సహాయకులు పాల్గొన్నరు.

# ప్రత్యేక విద్యుత్ అవగాహనా సదస్సును సద్వినియోగం చేసుకోండి

**కొత్తపల్లి,పిబ్రవరి9,ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రత్యేక విద్యుత్ అవగాహనా సదస్సును వినియోగదారులు సద్వినిమోగం చేసుకోవాలని ఏఈ అబీద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 13వ తేదిన 33-11కెవి సబ్‌స్టేషన్ ఎస్‌పీడీసీఎల్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర శ్రీశైలంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు.శ్రీ వి శ్రీనివాస ఆంజనేయమూర్తి,ఛైర్ పర్సన్(రిటైడ్ డిస్టిక్ జడ్జీ),విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కరవేదిక ఎస్‌పీడీసీఎల్ తిరుపతి వారి ఆధ్వర్యంలో శ్రీశైలం (కర్నూల్ రూరల్ డివిజన్) పరిధిలో ప్రత్యేక విద్యుత్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏపీ దక్షిణా ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు సిబ్బంది ఈ సదస్సులో పాల్గొని విద్యుత్ సమస్యలకు పరిష్కారా మార్గాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినిమోగం చేసుకోవాలని ఏఈ అబీద్ కోరారు.

# నులి పురుగుల నిర్మూలనతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు..

**కోసిగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** పిల్లల ఉజ్వల భవిష్యత్తును కాపాడడం కోసం నులి పురుగులను సమూలంగా నిర్మూలించాలని విద్యార్థులకు అల్బెండజోల్ మందులను వైద్యులు అందించారు.. శుక్రవారం నులి పురుగుల నివారణ దినం సందర్బంగా కోసిగితో పాటు మండలంలోని ఐరన్‌గల్, జంపాపురం, సజ్జలగుడ్డం గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు, అలాగే అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ అల్బెండజోల్ మాత్రలను భోజనం చేసిన తరువాత చప్పరించి మింగిన వెంటనే కొద్దిగా మంచినీరు త్రాగాలన్నారు. అంతేకాక మాత్ర వేసుకోవడానికి ముందు చేతులు సబ్బు నీటితో కడుక్కోవాలన్నారు. పిల్లలను సమీపంలోని అంగన్‌వాడి కేంద్రానికి లేదా పాఠశాలకు తీసుకెళ్లాలని అక్కడ నులిపురుగుల నిర్మూలన మాత్రలను ఉచితంగా అందిస్తారన్నారు. మండలంలో మొత్తం 22,953 మంది పిల్లలున్నారని, వీరిలో దాదాపు 22,264 మంది పిల్లలకు నులిపురుగుల మాత్రలను అందించామన్నారు. ఆరోగ్య సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాజీ ఎమ్మెల్యే గొర్విమానుపల్లెకు రాక

**కొలిమిగుండ్ల,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి నేడు శనివారం సాయంత్రం కొలిమిగుండ్ల మండలం గొర్విమానుపల్లె గ్రామంలో పర్యటించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి శుక్రవారం వెల్లడించారు.బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గొర్విమానుపల్లె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని తేదేపా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు బీసీ పర్యటనను విజయవంతం చేయాలని మూలే రామేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రూ.25లక్షలతో అభివృద్ధి పనులు

**చాగలమర్రి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** మండలంలోని గొడిగనూరు గ్రామంలో రూ.25లక్షలతో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఎంపిటిసి పత్తి నారాయణ,సర్పంచ్ సంజీవరాయుడులు తెలిపారు.శుక్రవారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20లక్షలు,ఉపాధిహామీ నిధులు రూ.5లక్షలతో సిమెంట్ రోడ్డు,కల్వర్ట్ నిర్మాణం చేపట్టామన్నారు.రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిల సహకారంతో ఇప్పటికే గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో వీరి సహకారంతో గ్రామంలో సమస్యలు లేకుండా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యోహాన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భంధిత కార్మీక వ్యవస్థ చట్టాన్ని పరిష్టంగా అమలు చేయాలి

**నందికొట్కూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** భంధిత కార్మీక వ్యవస్థ చట్టాన్ని పరిష్టంగా అమలు చేయాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. శుక్రవారం స్తానిక కోర్టు ఆవరణంలో భంధిత కార్మీక వ్యవస్థ (నిర్మూలన) చట్టం 1976 అమలు దినోత్సవం సంధర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతు భంధిత వ్యవస్థ గుర్తింపు, నిర్మూలన, గుర్తించిన కార్మీకులకు పునరావాసం కల్పించడం, ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం, చట్టాలపై అవగాహన కల్పించడం, చట్టాలను అమలు చేయడంలో సామాజిక భాధ్యత వహించేలా చేయాలని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మీక శాఖ అధికారి కె.వేంకటేశ్వర్లు, ఆర్.ఐ.శ్యామలాదేవి, న్యాయవాదులు, పోలీసు అధికారి, సోషల్ వర్కర్లు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టు అప్రజాస్వామ్యం

**గోనెగండ్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** విజయవాడలో శాంతి యుతంగా తమ నిరసనను తెలిపేందుకు వెలుతున్న ఆశా వర్కర్లను అప్రజాస్వామ్యకంగా అరెస్టు చేయడం అనాగరిక అని ఆశా వర్కర్ల (సీఐటీయూ) సంఘం జిల్లా అధ్యక్షురాలు శివలక్ష్మి అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో శుక్రవారం ఆశా వర్కర్లతో కలసి ఆమె ఎమ్మిగనూరు,కర్నూలు ప్రధాన రహదారిపై అరగంట పాటు ధర్నా చేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకురాళ్లు మాట్లాడుతూ న్యాయపరంగా తమ కోర్కెలను తీర్చమని కోరేందుకు నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లను అరెస్టు చేసి కేసులు పెట్టడం దారుణం అన్నారు.పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తి వేయాలని కోరారు.ఆశా వర్కర్లకు కనీసవేతనాలు ఇవ్వాలని,కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా గుర్తించాలని,ప్రభుత్వ సెలవులు,మెడికల్ లీవ్,వేతనంతో కూడిన మెటర్నీలీవ్‌లు ఇవ్వాలని,సంబంధం లేని పనులు చేయించరాదని రిటైర్మెంట్ బెనిపిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని 62 ఏళ్ల రిటైర్మెంట్ చేయాలని రూ.10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.న్యాయ పరమైన తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్ల అధ్యక్షురాలు మైమూన్,అమినా,సుజాత,జైబున్,లక్ష్మి,మబ్బి పాల్గొన్నారు.

# నేడు వెల్దుర్తికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి రాక

**వెల్దుర్తి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తికి ఈనెల10న శనివారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వస్తున్నారని వైకెపి ఏపిఎం చంద్రశేఖర్ అన్నారు.ఈ సందర్బంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాల కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు,ప్రజాప్రతినిధులు,గ్రామైఖ్య సంఘం,పొదుపుసంఘాల మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పచ్చని గ్రామాల్లో చిచ్చు పెడుతున్న ప్రజాప్రతినిధులు



**మద్దికెర,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** మద్దికెర మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ నందు 444-2బి నందు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నందు నిధుల ద్వారా కొనుగోలు చేసిన భూమిని కేవలం ఎస్‌సిలకు మాత్రమే కేటాయించాలని శుక్రవారం ఎస్‌సి కాలనీవాసులు, ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పారా రాఘవేంద్ర,ఆదోని తాలుక అధ్యక్షులు రఘులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు పచ్చని గ్రామాల్లో చిచ్చు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా మా డిమాండ్లు మాత్రం మారవన్నారు. ఈ సర్వేనంబర్ నందు ఎస్‌సి స్మశాన వాటిక దగ్గరలో కలిగి ఉండడంతో పాటు ఎస్‌సిలు ఇంటి స్థలాలు లేక అవస్థలు పడుతున్నా ఈ ప్రభుత్వాలు కనికరించడం లేదన్నారు. గతంలో ఎస్‌సిలకు పట్టాలు పంపిణీ చేసినా అధికారులు ఇప్పుడు అదే సర్వేనంబర్‌పై కొత్త పట్టాలు సృష్టించి ఇతర కులాల వారికి ఏ విధంగా పంపిణీ చేస్తారన్నారు. ఈ గ్రామం ఎస్‌సి అట్రాసిటీ గ్రామం అయినప్పటికీ అధికారులు కొంతమంది ప్రజాప్రతినిధులు గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్నారు. గతంలో సాయినగర్ కాలనీ నందు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసినప్పటికి కూడా ఎస్‌సిలకు ఒక ప్లాట్ కూడా ఇవ్వలేకపోయారన్నారు. ప్రస్తుతం ఇది ఎస్‌సి నిధులతో కొన్నటువంటి భూమిని గద్దల మాదిరిగా ఇతర కులస్తులు డేగ కన్ను వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. భారత రాజ్యాంగం అనుసరించి సోషల్ వెల్ఫేర్ నిధులతో కొన్నటువంటి భూములను కేవలం ఎస్‌సి కులాలకు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఎస్‌సిలకు న్యాయం చేస్తున్న ఉద్దేశ్యంతోనే అత్యధిక మెజార్టీతో నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని ఎస్‌సి ఓట్లతో అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. సిఎం జగన్ అంటే మాకు ఎంతో గౌరవం అని ఆయన యొక్క విలువలను తగ్గించే విధంగా ప్రస్తుతం ఉన్నటువంటి నియోజకవర్గంలో నాయకులు ప్రవర్తిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాలు వెలుగులతో నిండుగా వెలుగు నింపుతున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఆర్పేందుకు నియోజకవర్గంలో అనేకమంది కంకణం కట్టుకున్నారన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ఈ భూములను ఎస్‌సిలకు కేటాయిస్తే మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు మేము సిద్దంగా ఉన్నామన్నారు. సాయంత్రం దీక్షను రిటైర్డ్ ఆర్మీ భాస్కర్,వెంకటరాముడులు నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు.

## శ్రీఆంజనేయస్వామి ఆలయంలో దారా సుధీర్ ప్రత్యేక పూజలు



**నందికొట్కూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** నందికొట్కూరు వైకాపా అసెంబ్లీ అభ్యర్థి దారా సుధీర్ పట్టణంలోని శ్రీకోట ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన పట్టణంలో కోట వీధిలో పర్యటించి స్థానికులను కలిశారు. అలాగే స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి వార్డు కౌన్సిలర్లను అభ్యర్థి సుధీర్‌కు పరిచయం చేశారు. సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్నందుకు గర్వంగా ఉందని మీరందరు సహాయ సహకారాలు అంధించాలని ఆయన కోరారు. కౌన్సిలర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో యువత పవరేంటో వైసిపికి చూపాలి




**తుగ్గలి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** డిఎస్‌సి పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగ యువత ఓటు పవర్‌తో బుద్ధి చెప్పాలని టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షులు సత్యప్రకాష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలిలో తెలుగు యువత ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వారు ప్రధాన రహదారి గుండా ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షులు సత్యప్రకాష్ మాట్లాడుతూ వైసిపి పాలనలో యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు కానీ హామీలు,మోసకారి మాటలతో ప్రజలను నట్టేట ముంచారని అన్నారు. ప్రతి ఏడాది జాబు క్యాలెండర్,మెగా డిఎస్‌సి అంటూ ప్రగల్భాలు పలికి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఉద్యోగుల ఓట్ల కోసం సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి ఐదేళ్లు కావస్తున్నా ఆ మాటను నిలబెట్టుకోకపోవడం ఉద్యోగులను అనేక ఇక్కట్లకు గురి చేస్తున్నారన్నారు. దీంతో గత ఏడాది జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా నిరుద్యోగులు మళ్లీ వాత పెడతారేమో అని భయపడి ప్రభుత్వం మెగా డిఎస్‌సి అని ఉడత ఊపులు మొదలెట్టిందని అన్నారు. ఇవన్నీ నిరుద్యోగ యువత గమనిస్తున్నారని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు నిరుద్యోగ యువత సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు,మాజీ ఎంపిపి చంద్రన్న,తెలుగు యువత నాయకులు మోహన్,ఏకాంత,సుధాకర్,గిరిగెట్ల మల్లి,మాజీ ఎంపిటిసి వలే వెంకటేష్,కిష్టయ్య,జిజి రాళ్ల సోమశేఖర్‌గౌడ్, జనసేన నాయకుడు రామచంద్రతో పాటు మరింతమంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన రెవిన్యూ సిబ్బంది



**మంత్రాలయం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం నూతన తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌మూర్తిని రెవిన్యూ సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానిం చారు. ముందుగా తహశీల్దార్‌కు దుశ్శాలువా, పూలమాల వేసి సత్కరించారు. ఎల్లప్పుడూ తహశీల్దార్‌కు అందుబాటులో ఉంటూప్రజలకు తమ విలువైన సేవలు అందిస్తామని రెవిన్యూ అధికారులు తెలియజేశారు.ముఖ్యంగా గ్రామ సర్వేయర్లు తమ విధులను తప్పకుండా నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడి రాఘవేంద్ర,మండల సర్వేయర్ వాహిద్,ఆర్ఐ ఆదాము,ఆనందు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగనన్న ఆశయాలకు తూట్లు పొడుస్తున్న సచివాలయ ఉద్యోగులు



**ఆలూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని అయితే గ్రామ సచివాలయ ఉద్యోగులు,సిబ్బంది సిఎం జగనన్న ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని ఆలూరు సిపిఎం మండల కార్యదర్శి షాకీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని సచివాలయం-2లో కార్యదర్శి తప్ప మిగిలినవారందరు లేకపోవడంతో షాకీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు ఇచ్చే సమయంలో నిరుద్యోగులకు ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండ విసిగిస్తున్న,సమయం పాటించని సచివాలయ ఉద్యోగులను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. నిరుద్యోగులు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయం-2లో తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సక్రమంగా పనిచేయని వారిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## సర్వసభ్య సమావేశానికి హాజరు కాని వారికి మెమోలు ఇవ్వండి



**ఆస్పరి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారులకు మెమోలు ఇవ్వాలని జడ్‌పిటిసి దొరబాబు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సుంకర ఉమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు సమావేశం నిర్వహిస్తే ఈ సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామాల్లో ఉండే సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అలాగే గ్రామాల్లో చేపట్టే పనులను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ లక్ష్మీనారాయణ,డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి,వైస్ ఎంపిపిలు లింగమ్మ,శశికళ,ఎంపిటిసిలు రాధాకృష్ణ,శ్రీరాములు,మహాలక్ష్మి,లక్ష్మి, సర్పంచ్‌లు హరికృష్ణ,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్‌లో పంటలు వేసిన రైతులు పంట నమోదు చేసుకోవాలి



**దేవనకొండ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** రబీసీజన్‌లో పంటలు వేసిన రైతులు ఆర్‌బికె కేంద్రాలకు వెళ్లి పంటనమోదుతో పాటు ఈకెవైసి త్వరగా చేసుకోవాలని వ్యవసాయ అధికారి సురేష్‌బాబు సూచించారు. శుక్రవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం సలహా మండలి చైర్మన్ హంపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హంపిరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ,ఉచిత పంటల భీమా కింద అన్ని పంటలకు భీమా డబ్బులు రైతులకు అకౌంట్లలో జమచేయాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు కందనాతి రంగన్న,ఏఈఓలు యోగేంద్ర,రంగన్న,జయరాం, విఏఏలు సలీం,మునిస్వామి,అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేదు



**పెద్దకడబూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**మండల పరిధిలోని కంబదహాళు గ్రామానికి చెందిన రెడ్డి గోవర్ధన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీతో ఎటువంటి సంబంధం లేదని ఆయన మంత్రాలయం నియోజకవర్గ ఇంఛార్జ్ అని చెప్పుకోవడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు కురువ మల్లేష్, ఆనంద్ రాజులు అన్నారు.శుక్రవారం మండలకేంద్రమైన పెద్దకడబూరులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గోవర్ధన్‌రెడ్డి అనేవ్యక్తి ఏరోజు కూడా కాంగ్రెస్ జెండా,కండువా వేసుకొన్న సందరాభలు లేవని ఉన్నట్టుండి నియోజకవర్గ ఇంఛార్జ్ అని ప్రకటనలు ఇచ్చుకోవడం మంచి పద్ధతి కాదన్నారు.ఈ విషయంపై జిల్లా అధిష్టానానికి ఫిర్యాదు చేశామన్నారు.మరోసారి గోవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ అని చెప్పుకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు వస్తాయని గోవర్ధన్‌రెడ్డి అసత్య ప్రకటనలపై కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్‌చాంద్,పీరా తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల జీవితాలతో సీఎం చెలగాటం: సిఐటియు..



**కోసిగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా విజయ వాడ ధర్నాకు రానివ్వకుండా ఆశా వర్కర్లను నిర్బంధించి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని, ముఖ్య ంగా ధర్నాకు వెళ్తున్న ఆశా వర్కర్లను గృహ నిర్బంధనం చేయడం సిగ్గుచేటని సిఐటియు మండల నాయకులు రాముడు, మహిళా నాయకురాళ్లు ఆగ్రహం వ్యక్తం చేసారు.. న్యాయమైన సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఆశ వర్కర్లు చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లిన వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం సిఐటియు అనుబంధం ఆశా వర్కర్సు యూనియన్ ఆధ్వర్యంలో బీరప్ప గుడి నుండి వైఎస్సార్ సర్కిల్ వరకు ఆశ వర్కర్లు భారీగా ర్యాలీ నిర్వహించారు.. అనంతరం సర్కిల్ నందు రాస్తారోకోను నిర్వహించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నాను నిర్వహించారు.. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రాముడు, వీరేష్‌లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకునేందుకు విజయవాడ వెళ్తున్న ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడం దారుణమన్నారు.. ఆశా వర్కర్లు మహిళలు అని కూడా చూడకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తరు.. జగన్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయకుండా మాట తప్పి మడమ తిప్పారని విమర్శించారు.. ఐదేళ్లుగా రాష్ట్రంలో 42,168 మంది ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత లేదన్నారు.. యాప్‌లు అప్‌లోడ్ చేయాలని జగనన్న సురక్ష పథకం కోసం రేయింబవళ్లు పనిచేయాలని ఆశా వర్కర్లను వేధిస్తున్నారని మండిపడ్డారు.. ఈ ఐదేళ్లలో దాదాపు 300 మంది ఆశా వర్కర్లను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు..ముఖ్యంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను అమలు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా గుర్తించాలన్నారు.. కరోనా సమయంలో చనిపోయిన ఆశ వర్కర్లకు రూ.50 లక్షల నష్టపరిహారం అందించి సంక్షేమ పథకాలు ఆశా వర్కర్లకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేసారు.. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారించకపోతే జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాళ్లు సుజాత, పార్వతి, చంద్రమ్మ, సంధ్య, ఇందిరమ్మ, శ్రీదేవి, చిట్టెమ్మ, పద్మ, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు..

## అక్కాచెల్లెళ్లకు జగనన్న అండగా నిలుస్తున్నారు




**ప్యాపిలి పిబ్రవరి9(ప్రభాతవార్త ):** అక్కాచెల్లెళ్లకు జగనన్న అండగా నిలుస్తున్నారని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తిలు అన్నారు. స్థానిక పోదుపు కార్యాలయంలో శుక్రవారం వైఎస్ఆర్ అసరా నాలగవ విడత కింద మహిళలకు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోదుపు మహిళల ఖాతాలలోకి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అసరా కింద జమ చేశారని తెలిపారు. రానున్న ఎన్నికలలో వైకాపాకు ఓట్లు వేసి జగనన్నను గెలిపించాలని కోరారు. ప్యాపిలి మండలంలో పోదుపు మహిళలకు వైఎస్ఆర్ అసరా కింద ప్యాపిలి మండలంలో 932 పోదుపు సంఘాలకు చెందిన 9205 మంది మహిళలకు నాలుగు కోట్ల 90లక్షల 14వేల రూపాయలను జమచేశారని వివరించారు. 45 సంవత్సరాలు నిండిన మహిళలకు 18700 రూపాయలను అందిస్తూ అసరాగా నిలుస్తున్న జగనన్నకు ఓటు వేయాలని కోరారు. అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలను ఇంటివద్దకే సచివాలయాల ద్వార వాలంటర్లు అందిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పోదుపు మహిళలు పాలాభిషేకాన్ని నిర్వహించారు.

**బుక్‌కీపర్లకు డబ్బులివ్వాల్సిందే.. :** బ్యాంకు రుణాలు వచ్చిన పోదుపు మహిళలు ఒక్కోక్కరు బుక్‌కీపర్‌కు రెండు వందల నుండి మూడు వందల రూపాయల వరకు డబ్బులివ్వాల్సిందేనని మహిళలు వాపోయారు. ప్రభుత్వం వైఎస్ఆర్ అసరా కింద జమ చేసిన డబ్బులను తీసుకోవాలంటే బుక్‌కీపర్లకు ముడుపులు ఇవ్వాల్సిందేనని, ఇవ్వకపోతు కుంటిసాకులతో కాలక్షేపం చేస్తారని ఆవేధన వ్యక్తంచేశారు. 9205 పోదుపు మహిళలకు వైఎస్ఆర్ అసరా డబ్బులు బుక్‌కీపర్లకు లక్షలాది రూపాయల వసూళ్లకు నాందిగా మారిందని చెప్పుతున్నారు. సుమారుగా 20 లక్షల వరకు బుక్‌కీపర్లకు ఆదాయం వస్తుందని అంచాన వేస్తున్నారు.పేరుకు వందల రూపాయలు అయినప్పటికి మొత్తం మీద లక్షలాది రూపాయలను బుక్‌కీపర్లు వెనకేసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న డబ్బులకు బుక్‌కీపర్లకు ముడుపులు ఎందుకు ఇవ్వాలని పోదుపు మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన బుక్‌కీపర్ల అక్రమాలను అరికట్టే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీట్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, సచివాలయం కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, హుసేనాపురం సింగిల్ విండో చైర్మన్ బాలయ్య, ఎమ్పీడివో సాయి మనోహర్, ఈవోఆర్డీ బాలక్రిష్ణ, ఏపిఎం క్రిష్ణమూర్తి, పోదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం



**ఆవుకు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** నులిపురుగులను నిర్మూలిస్తేనే పిల్లలకు ఆరోగ్యం చేకూరుతుందని ఉప్పలపాడు వైద్యాధికారి వినోద్‌కుమార్ తెలిపారు. జాతీయ నులిపురుగుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంగపట్నంలోని జిల్లాపరిషత్ పాఠశాల నందు అల్బెండజోల్ మాత్రల పంపిణి చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని అన్నిప్రభుత్వ, ప్రైవేట్ అంగన్‌వాడీ సెంటర్లలో 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు దాదాపు 9 వేల మందికి మాత్రల పంపిణి జరిగినట్లు తెలిపారు. అలాగే ఆవుకు ఎంఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ప్రతి గురువారం ఐరన్ మాత్రలతో పాటు ఆరునెలలకు ఒకసారి అల్బెండజోల్ మాత్రలు మింగి రక్తహీనతను నివారించుకోవాలని తెలిపారు. అదేవిధంగా డా.యమునా మాట్లాడుతూ ఎక్కువగా ఆడపిల్లలు రక్తహీనతకు గురవుతున్నారని మంచి ఆహారపు అలవాట్లతోనే మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫోర్‌లైన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**చాగలమర్రి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలోని రాయలకేఫ్ సమీపంలో ఉన్న క్రీడామైదానంలో ఫోర్‌లైన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్ఐ రమణయ్య,పారి శ్రామికవేత్త,చక్రంబీడీ ప్రొప్రైటర్ షబ్బీర్ అహమ్మద్,మండల ఉపాధ్య క్షులు ముల్లా రఫిలు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో జయపజయాలను పక్కనపెట్టి క్రీడాస్పూర్తితో ముందుకు సాగాలన్నారు.అనంతరం నిర్వాహకులు సలీమ్,తహీర్,వాజీద్‌లు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20జట్లు పాల్గొంటున్నాయని మొదటి బహుమతి రూ.20వేలు,చక్రంబీడీ ప్రొప్రైటర్ షబ్బీర్ అహమ్మద్,రెండవ బహుమతి రూ.10వేలు గోల్డ్ స్మిత్‌లు జమాల్,షరీఫ్,మూడవ బహుమతి రూ.5వేలు రాయల్‌కేఫ్ రఫి,నాల్గవ బహుమతి రూ.3500 ముల్లా షబూల్,మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా రూ.3వేలు బహుమతి అమరాన్ బ్యాటరీ డీలర్ ఆకుల ఇర్షాద్‌లు అందజేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో పీడీ దాదాపీర్,దాతలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ



**నందికొట్కూరుటౌన్, పిబ్రవరి, 9, ప్రభాతవార్త :** నందికొట్కూరు పోలీసుస్టేషన్ ఎస్ఐగా శుక్రవారం వెంకటరమణ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న బదిలీల్లో భాగంగా కడప జిల్లా నుంచి వచ్చిన వెంకటరమణను నందికొట్కూరు పోలీసుస్టేషన్ ఎస్ఐగా నియమించారు. ఈమేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తామన్నారు. ఇక్కడ పనిచేసే వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు.

## ఎన్నికల దృష్ట్యా ఎగ్జిబిషన్ నిర్వహించొద్దు



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కర్నూలు నగరంలో ఎగ్జిబిషన్ నిర్వహించొద్దని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు అన్నారు. ఈసందరభంగా వారు మున్సిపల్ కార్యాలయంలో కమిషనరును కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో 2014 మరియు 2019 ఎన్నికల సమయంలో కూడ ఎగ్జిబిషన్ పెట్టలేదని కమిషనరుతో చెప్పినట్లు కార్పొరేటర్లు తెలిపారు. ఈఎన్నికల సంవత్సరంలో కూడ అదే పద్ధతిని పాటించాలని కోరామన్నారు. మార్చి 1 నుండి మే 31 వరకు ఎగ్జిబిషన్ నిర్వహణకు చేపట్టబోయే టెండర్ల ప్రక్రియను నిలిపివేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎగ్జిబిషన్ నిర్వహించడం వల్ల అధికార పార్టీ నేతలు ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని కమిషనరుకు వివరించినట్లు కార్పొరేటర్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి ఫ్లోర్ లీడర్ కురువ పరమేష్, కార్పొరేటర్లు జాకీయా అక్సారీ, విజయకుమారి, కైప పద్మలతారెడ్డి, మాజీ కార్పొరేటర్లు సుంకన్న, పామన్న, బొల్లెద్దుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

.1

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య ఇవ్వాలి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని ఫోటో, విడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి కోరారు. శుక్రవారం విద్యాశాఖ కార్యాలయంలో నూతన డిఈఓగా పదవి బాధ్యతలు చేపట్టిన సామ్యూల్‌కు జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యనందివ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రామస్వామి మాట్లాడుతూ చాలీచాలని, వచ్చిరాని వేతనాలతో విధులు నిర్వహిస్తు సమాజాభివృద్ధికి తోడ్పడుతూ ప్రజాసమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తున్న జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారని కనీసం వారి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాసులు, రవి, నరసింహులు పాల్గొన్నారు.

## బహుబాషా కోవిదుడికి భారతరత్న ఇవ్వడం ఆనందదాయకం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** యావత్ భారతదేశం గర్వించదగ్గ మహానాయకుడు, మన బ్రాహ్మణజాతి ముద్దుబిడ్డ, తెలుగుజాతి ఆణిముత్యం, బహుబాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల పితామహుడు భారత పూర్వ ప్రధానమంత్రి పాములపర్తి నరసింహారావుకు శుక్రవారం భారతరత్న ప్రకటించడం అత్యంత ఆనందదాయకమని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. ఈసందరభంగా కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య శుభాకాంక్షలు తెలిపింది.

## వాహణాల రాక పోకలకు అంతరాయం కలిగిస్తే చర్యలు -సిఐజయచంద్ర



**కోవెలకుంట్ల,పిబ్రవరి 9,ప్రభాతవార్త** పట్టణంలోని బస్టాండుకు వెళ్లు రస్తాలో దుఖాణాల ముందు మోటారు బైకులు, తోపుడు బండ్లు ఉండటముతో వాహనాలు రాక పోకులకు తీవ్ర అంతారము కులుగుతుందని అలాగే చేస్తే చర్యలు తప్పవని సిఐ జయచంద్ర అన్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని ఉన్న దుఖాణాల యజమానులతో సిఐ శుక్రవారము ఉదయం సమీక్ష నిర్వహించారు. ఈసందరభ్రముగా అయన మాట్లాడుతూ అర్‌అండ్‌బి రోడ్డ వెంట ఉన్న దుఖాణాలు ముందు రోడ్డుపైనే మోటారు బైకులు ఇతర వాహనాలు అపుతున్నారు. ఇలా చేయడముతో ట్రాపిక్‌కు పూర్తిగా అంతరాయం కలుగుతున్నదని చెప్పారు. దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. కావును వాహనాలు నిలిపే వారికంటే ముందుగా దుఖాణాల యజమానులకు జరిమానా విదించడము జరుగుతుందని చెప్పారు. కావున మీరు జాగ్రతలు పాటించాలని చెప్పారు. అలాగే చేస్తే పోలీసులము మా పని మేము చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో యస్ఐ వరప్రసాదు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రోడ్డు భద్రతావారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రమైన నంద్యాల ఆర్టీసి డిపో సిబ్బందిచే డిపో మేనేజరు ఎ గంగాధర్ అధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో అసిస్టెంటు మేనేజరు సి మద్దిలేటి నాయుడు, బస్‌స్టేషన్ మేనేజరు తిమ్మయ్య అధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందరభంగా వారు మాట్లాడుతూ భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. డిపో సిబ్బంది ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆర్టీసి బస్సు మీది మాది మనందరిది అనే దృక్పదంతో సిబ్బంది వ్యవహారించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించారు. సిబ్బంది కూడ అప్రమత్తంగా వ్యహారిస్తామని ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. కార్య క్రమంలో ఆర్టీసి సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, డిపో నాయకులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్ చంద్రబాబు తోనే సాధ్యం



**గోనెగండ్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** రాష్ట్రంలో యువత భవిష్యత్ చంద్రబాబుతోనే సాధ్యం అని తెలుగు యువత మండల నాయకులు ముల్లా భాషా,జయపాల్, లక్ష్మి కాంతస్వామి,పోల్‌కల్ వెంకటేశ్వర్లు,నూర అహ్మద్,హరికృష్ణ,అబుబ కర్ అన్నారు. శుక్రవారం మైఫస్ట్ ఓటేఫర్ సీబీఎన్ అనే కార్యక్రమాన్ని విజ్ఞాన్ కళాశాల యందు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ జాబితాలో కొత్తగా ఓటర్ నమోదు చేసుకున్న యువకులు,విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు,విద్యార్థులకు చేస్తున్న అన్యాయాన్ని వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు.ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున భూటకపు డీఎస్సీ విడుదల చేసి చేతులు దులుపుకున్నారని వారన్నారు.వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న రాక్షస పాలన కారణంగా పలు పరిశ్రమలు పక్క రాష్ట్రలకు వెళ్లి పోయాయని అన్నారు.గతంలో టీడీపీ పాలనలో నిరుద్యోగులకు భృతి ఇచ్చేవారిని ఇప్పుడు అది లేదని వారు గుర్తు చేశారు.తెలుగుదేశం ప్రభుత్వం వస్తే అమలు చేసే పథకాలను గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మునిస్వామి,వినోద్,గోవర్ధన్‌నాయుడు,రామకృష్ణ,నీలకంఠ, దస్తగిరి ,సూర్యనారాయణరెడ్డి, గిడ్డయ్య,శ్రీకాంత్,కాజా,అనూక్,వలి,అబ్దుల్ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**వెల్దుర్తి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** స్థానిక వెల్దుర్తి రైల్వేస్టేషన్‌రోడ్డులో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు వెల్దుర్తి పోలీసులు అతన్ని చికిత్సకై స్థానిక ప్రభుత్వఆసుపత్రికి తరలించారు.మెరుగైన చికిత్సకై అతన్ని కర్నూలు ప్రభుత్వఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.అతను కర్నూలులో చికిత్స పొందుతున్నాడు.అతను అపస్మారకస్థితిలో ఉన్నాడని అతను గళ్ల చొక్కా ఫుల్‌షర్టు నీలంరంగు,నీలం రంగు జీన్స్ ధరించి ఉన్నాడని,నడుముకు ఎర్రని మొలతాడు ఉందని పోలీసులు తెలిపారు.ఛామన ఛాయ రంగు,గడ్డం నెరసి ఉన్నట్లు గుర్తించారు.ఇతని ఆచూకి తెలిసిన వారు వెల్దుర్తి ఎస్సై 9121101118 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**హాలహర్వి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆశావర్కర్ల యూనియన్ మండల నాయకురాలు విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల అక్రమ అరెస్టుకు నిరసనగా శుక్రవారం ఆశావర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన ఆశావర్కర్లు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకుని పలువురిని గృహ నిర్బంధంలో ఉంచి,రైల్వే స్టేషన్‌లో అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ఆశా వర్కర్లపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలన్నారు. భారతి,సునీత,ఆశావర్కర్లు,సిఐటియు నాయకులు విఠల్ పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావుకి భారత రత్న రావడం బ్రాహ్మణ జాతికే గర్వకారణం ; వెల్లాల మధుసూదనశర్మ



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి09, ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావుకు భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఏపీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్లాల మధుసూదనశర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులో మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో పీవీ నరసింహారావు పాత్ర చాలా కీలకమని చెప్పారు. భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు దేశ ప్రధానమంత్రి పదవిని చేపట్టి ఆర్థిక సంస్కరణలు తీసుకొని వచ్చి ప్రపంచమంతా భారతదేశం వైపు చూసేలా చేశారన్నారు. అలాగే వివిధ దేశాలు ఆర్థిక పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన దేశంగా భారతదేశానికి గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి పివి నరసింహారావు అని చెప్పారు. అలాంటి వ్యక్తికి నేడు భారతరత్నంను ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్రమోదీకి యావత్ బ్రాహ్మణ జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## 16న శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు



**హొళగుంద,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేదీ నుండి హొళగుందలో శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త,మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్ తెలిపారు. శుక్రవారం శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హొళగుందలో కొండగుహల్లో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు 13వ తేదీన కంకణాధారణతో ప్రారంభమవుతాయన్నారు. 16న నందిఉత్సవం,17న గజోత్సవం,18న మహా రథోత్సవం,19న లంకా దహనం,20న వసంతోత్సవంతో శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శివశంకర్‌గౌడ్,సిద్ధార్థగౌడ్,హువ్వలూరు కాడ సిద్దప్ప,రైస్‌మిల్ మురళీ,వేద పండితులు రేణుకా రాధ్య దేవాలయం పురోహితులు మరేగౌడ,బొగ్గూరు రవి,బసవ,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు తోనే అన్నదాతలకు భరోసా



**కొత్తపల్లి, పిబ్రవరి9,ప్రభాతవార్త :** పంట నమోదు తోనే అన్నదాతలకు భరోసా అని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. ఆంజనేయ,కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి కె.మహేష్ అన్నారు.వారు శుక్రవారం మండలంలోని రైతు భరోసా కేంద్రం నందు మండలస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నమోదు తోనే అన్నదాతలకు భరోసా అని రబీ సీజన్ లో పంటవేసిన ప్రతి రైతు ఈ నెల 15వ తేదీ లోపు పంట నమోదు మరియు ఈ-కేవైసీ చేయించుకోవాలని తెలిపారు.పీఎం కిసాన్ నిధులు త్వరలో రైతులు ఖాతాలో జమచేయబడతాయి కాబట్టి ఇంకా ఈ-కేవైసీ చేయించుకోని వారు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి ఈ-కేవైసీ చేయించుకోవాలని వారు తెలిపారు.వ్యవసాయ సహాయకులు అందరు రికార్డు అన్నింటిని సరైన పద్ధతిలో సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్యఅధికారిణి భువనేశ్వరి,సలహా మండలి కమిటి సభ్యులు,గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అన్ని వర్గాలకు న్యాయం : కెఈ శ్యాంబాబు



**తుగ్గలి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కెఈ శ్యాంబాబు ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు,యువతకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాల మినీ మేనిఫెస్టో కరపత్రాన్ని అందచేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి పార్టీని ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డకు రూ.1500లు,ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు,నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ.3వేలు,నిరుద్యోగ బృతి ఇంటింటికి తాగునీటి కొళాయి కనెక్షన్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బిసి వర్గాలపై దాడులు ఎక్కువయ్యాయని టిడిపి మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల్లో చెప్పిన విధంగా రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే బిసిలకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారన్నారు. కావున ప్రతిఒక్కరు వచ్చే ఎన్నికల్లో తెదేపాకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షులు వెంకటరాముడు చౌదరి,రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు,సర్పంచ్ ఓబులేషు,ఎంపిపి గురుస్వామి,చంద్రన్న,రవి,బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ,లక్ష్మణస్వామి,మల్లీ,చంద్రన్న,ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్,వల్లే వెంకటేష్,కృష్ణయ్య,అప్ప వేణు,నీల్లాప్రసాద్,ఎస్‌టి సెల్ జిల్లా నాయకుడు రాము నాయక్,తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్,డీలర్ సుంకన్న,నల్లగుండ్ల రవి,ఏకాంత,సుధాకర్,మీటే నాయక్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లీంల చూపు బిజేపి వైపు
## - బిజేపిలో చేరిన చాబోలి ముస్లీంలు



**నంద్యాల, హస్పటల్ పిబ్రవరి 9 ప్రభాతవార్త :** దేశంలో బిజేపికి ముస్లీంలు వ్యతిరేకము అనే దానికి పటాపంచలు చేస్తు ఏకంగా ముస్లీంలే డాక్టరు అబిరుచి మధు సారథ్యంలో బిజేపి వైపు చేస్తున్నారు.ముస్లీంలకు అతి పవిత్రమైన రోజునే నంద్యాల మండలంలోని చాబోలి గ్రామంలో అబిరుచి మదు నేతృత్వంలో బిజేపిపార్టిలో చేరారు. ముస్లీం మైనార్టి మహిళ నాయకురాలు హసీనా సమక్షములో చాబోలి గ్రామస్తులు బిజేపి తీర్థముమ పుచ్చుకున్నారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కులాలకు, మతాలకు అతీతముగా దేశాన్ని అబివృద్ధి పథములోనడిపిస్తున్నారు.ముఖ్యంగా మైనార్టిలో బిజేపికి వ్యతిరేకము అంటు మాపై చాలా మంది దుస్ ప్రచారము చేస్తున్నారు. మేము మోడీకి వ్యతిరేకము కాదనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. బిజేపి సార్థ్యంలో ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు.కరోనా సమయంలో వ్యాక్సిన్ వేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడారని చెప్పారు.అలాగే కరోనా సమయంలో మాలాంటి వారికి పూట గడువడానికి ఉచితంగా రేషన్ బియ్యము కూడ అందించాన ఘనత మోడీదని చెప్పారు.

## నేడు పాఠశాలలకు సెలవు లేదు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** జిల్లాలోని అన్ని ప్రైవేట్ ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు అందరు 10వ తేది రెండవ శనివారం పనిదినంగా ప్రకటించబడిందని జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. గత సంక్రాంతి సెలవులను పొడిగించినందున ప్రభుత్వ అదేశానుసారం నేడు 10వ తేది అన్ని పాఠశాలలు యధావిధిగా పనిచేయాలని అదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని డిప్యూటి డిఈఓలు, మండల విద్యాశాఖాధికారులు, పర్యవేక్షణ చేయాలని ఆయన అదేశించారు.

## సిసి కెమెరాల పర్యవేక్షణలో ఇంటర్ ప్రాక్టికల్స్

**-11 నుంచి రెగ్యులర్ సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు**



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** జిల్లాలోని ఇంటర్మీడియట్ రెగ్యులర్ విద్యార్థులకు ఈనెల 11వ తేది నుంచి బైపీసీ, ఎంపీసి విద్యారులకు ప్రాక్టికల్స్ ప్రారంభం అవుతాయని కర్నూలు జిల్లా రీజినల్ ఇన్‌స్పెక్షన్ అఫీసర్ (ఆర్ఐఓ) ఎస్‌విఎస్ గురువయ్యశెట్టి తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల్ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ అదేశాల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు సిసి కెమెరాల పర్యవేక్షణలో నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్ర 5 గంటల వరకు ఈపరీక్షలు నిర్వహిస్తారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో మొదటి విడతగా 11వ తేది నుండి 15వ తేది వరకు 77 కళాశాలల్లో 2వ విడత 16 నుంచి 20వ తేది వరకు 38 కళాశాలల్లో ఈప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఎంపీసీ విద్యార్థులు 9,750 మంది, బైపీసీ విద్యార్థులు 4,784 ఈపరీక్షలకు హాజరవుతున్నారు. సమస్యలుంటే కంట్రోల్ రూం.నం.08518222047 కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో డిఈసి మెంబర్ వై పరమేశ్వర్‌రెడ్డి, లాలప్ప, ప్రభుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆదోని రాజకీయం రోజురోజుకు వేడెక్కుతుంది..

**:- టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప**



**ఆదోని,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ఆదోని రాజకీయం రోజురోజుకు వేడెక్కుతుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్ళ పూర్తవుతున్నా ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చలేకపోయారని కల్లిబొల్లి మాటలతో కాలం ముగిసిందని వైసిపి ప్రభుత్వంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వంలో పేదప్రజలకు ఇస్తున్న పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉండేవన్నారు. నేడు రాష్ట్రాన్ని సుమారు రూ.10లక్షల కోట్ల అప్పు చేసి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే వైసిపి ప్రభుత్వం దిగిపోవడానికి సిద్ధం కావాలని ఎద్దేవ చేశారు. తెదేపా ప్రభుత్వంలో పేదప్రజలకు అందుబాటులో ఉన్న అన్నా క్యాంటీన్ పేదలకు కడుపునిండా అన్నం పెట్టేదని,పేదప్రజల కోసం చంద్రన్న భీమా ఎంతో ఉపయోగకరంగా ఉండేదన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రోడ్లు దుర్భరంగా ఉన్నాయని నేడు ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీకి వెళ్లాలన్నా కూడా దుర్భరమైన రోడ్లు ఉన్నాయని అక్కడి ప్రజలు ఎక్కడ ఉమ్మి వేస్తారోనని పరదాల చాటున అసెంబ్లీకి వెళుతున్నారని అందుకే దిగిపోవడానికి సిద్ధం కావాలన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలు కరువుతో అల్లాడుతుంటే రెండుసార్లు సీమలో పర్యటించిన ప్రజలను పలకరించిన పాపాన పోలేదన్నారు. తాగునీటి సమస్య ఉందని ప్రజలు రోడ్లపై ఎక్కి ధర్నాలు చేస్తుంటే ఏ ఒక్కరోజు కూడా ప్రజల సమస్యలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేదం చేస్తానని గద్దెనెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు అదే ఆదాయ వనరుగా మార్చుకున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని తెదేపా హయాంలో ప్రతిపండుగకు కానుకలు ఇచ్చే వారని వైసిపి ప్రభుత్వంలో పేదలు ప్రతి పండుగకు పస్తులు ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా హయాంలో పెళ్లికానుక కింద బిసిలకు రూ.60వేలు, ఎస్‌సిలకు రూ.75వేలు,కులాంతర వివాహాలకు రూ.1లక్ష,వికలాంగులకు రూ.1లక్ష నగదును నేరుగా వారి ఖాతాల్లోకి ఇచ్చే వారని నేడు వాటన్నింటిని నీరుగార్చారన్నారు. తెదేపా హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ బిల్లు కేవలం రూ.200ల వరకు వచ్చేదని నేడు రూ.500లు నుండి రూ.1000లు వస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు సోమశేఖర్‌రెడ్డి,రామకృష్ణ, రమేష్,అంజి,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లపై అదనపు రవాణా చార్జీలు వసూలుచేస్తే కఠిన చర్యలు-జాయింట్ కలెక్టరు



**కర్నూలు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** జిల్లాలో ఎల్పీజి గ్యాస్ కనెక్షన్ సిలిండర్లపై అదనపు రవాణా చార్జీలు వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య ఎల్పీజి గ్యాస్ ఏజెన్సీలను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పౌరసరఫరాల శాఖాధికారులతో మరియు జిల్లాలోని వివిధ ఎల్పీజి గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లతో జేసి నారపురెడ్డి మౌర్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే సమయంలో రవాణా చార్జీ కింద అదనపు చార్జీలు వసూలు చేయరాదని అలా చేసేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా లబ్ధిదారుల నుంచి అదనపు సొమ్ములు వసూలు చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఇంటింటికి గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే డెలివరీబాయ్స్ పై ఎల్పీజిగ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎల్పిజీ గ్యాస్ ఏజెన్సీలు తమ గోదాముల నుండి ప్రతిరోజు పంపిణి చేసే గ్యాస్ సిలిండర వివరాలు ఎప్పటికప్పుడు రిజిష్టర్‌లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. గ్యాస్ కంపెనీల వారి నామ్స్ ప్రకారం గ్యాస్ గోడౌన్ నుంచి 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వినియోగదారులకు ఎలాంటి రవాణా రుసుం వసూలు చేయరాదని గోడౌన్ నుండి 5 కిలోమీటర్ల దాటి 15 కిలోమీటర్ల ఉన్నట్లయితే సిలిండర్ రవాణా చార్జీ కింద రూ.20లు, గోడౌన్ నుండి 15 కిలోమీటర్ల దాటి 30 కిలోమీటర్లు ఉన్నట్లయితే రూ.30లు అదనపు చార్జీలు బిల్లులోనే గ్యాస్ సీలిండర్ రవాణా చార్జీ కింద చూపించాలన్నారు. సిలిండర్ రవాణాకు సంబంధించిన రుసుంను వినియోగదారులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసాఫ్ట్‌వేర్ గురించి వివిధ కంపెనీల వారిచే ఏజెన్సీ వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని జేసి తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కెవిఎస్ఎం ప్రసాద్, కర్నూలు సహాయ పౌరసరఫరాల అధికారి రామాంజనేయరెడ్డి, గూడూరు సిఎస్‌డిటి నవీన్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లాలోని గ్యాస్‌కు సంబంధించిన ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యంను సంరక్షించాలి : కలెక్టర్ శ్రీనివాసులు



**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి09,ప్రభాతవార్త :** చిన్నారుల ఆరోగ్యంను సంరక్షించాలని నంద్యాల జిల్లా సర్వోన్నతాదికారి డా.కె.శ్రీనివాసులు అన్నారు.శుక్రవారంనాడు శ్రీశైలం జిల్లా పరిషత్ హైస్కూలును సందర్శించారు.హైస్కూల్‌లో కలెక్టర్ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంను ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ప్రతి విధ్యార్ది చేత ఆల్బెండజోల్ మాత్రను మింగించాలని సూచించారు.1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరిచే ట్యాబ్లెట్స్‌ను మింగించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని కళాశాలలు,పాఠశాలల్లో మొత్తం 4,11,270 మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించామని అంగన్ వ్వాడీలు,పాఠశాలల ఉపాధ్యాయులు పిల్లలందరిచే ఆల్బెండజోల్ ట్యాబ్లెట్స్‌ను తప్పనిసరిగా మింగించలన్నారు.పాఠశాలలకు గైర్హజరైన విధ్యార్థులకు ఈ నెల 16 వతేదిన మాప్ అప్ రౌండ్‌లో మాత్రలు వేసేందుకు చర్యలుతీసుకోవాలని వైద్య సిబ్బందిని కలేక్టర్ ఆదేశించారు. అనంతరం విధ్యార్దుల చేత మాత్రలను మింగించారు. డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ,డిసిహెచ్ఎస్,డా. జఫరుల్లా,పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్,డా,షెహనాజీ,ఎఎన్ఎంలు,ఆశా వర్కర్లు తదితరలు పాల్గోన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మంత్రాలయం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలోతిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,వ్యాసరాజస్వామి, మల్లికార్జునరెడ్డి, విజయరామిరెడ్డి,హనుమంతు,ఎలారెడ్డి,చావడి వెంకటేష్,చంద్ర,జెట్టి వీరేష్ ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

**:- ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ**



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఎన్నికల విధులపై సెక్టోరల్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో 256పోలింగ్ కేంద్రాలకు గాను 25మంది సెక్టర్ ఆఫీసర్లు మరియు ఇద్దరు రిజర్వు కలిపి 27మంది సెక్టరల్ ఆఫీసర్‌లను నియమించడం జరిగిందన్నారు. సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ సామాగ్రి,చేయాల్సిన,చేయకూడని,చెక్‌లిస్ట్,హ్యాండ్ బుక్‌లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు,పోలింగ్ సిబ్బందికి వసతుల విషయమై లోటుపాట్లు ఉంటే వెంటనే తమ దృష్టికి తెచ్చి వసతుల కల్పన పూర్తి చేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పూర్తిస్థాయిలో సిద్దంగా ఉండాలని అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్/ఏఈఆర్ఓ హసీనా సుల్తానా, డిఎల్‌పిఓ కార్యాలయ పరిపాలనాధికారి/ఏఈఆర్ఓ వీరభద్రప్ప,ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఏజాజ్ అహ్మద్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పేదల రేషన్ బియ్యము పక్క రాష్ట్రాలకు - అదికార పార్టి నాయకుడి అండ

**: నంద్యాల టూ బళ్లారి : రాత్రి వేళల్లో యద్దేశ్చగా బియ్యం తరలింపు**

**: నెలకు 30 లారీలు కర్ణాటకకు**

**నంద్యాల, పిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి :** పేదల కడుపు నింపడానికి కేంద్రము ఒక్కొక్క మనిషికి ఐదు కేజిల బియ్యాన్ని రాయితీతో రాష్టానికి అందిస్తే అ బియ్యము పేదల కడపు కొట్టి పక్క రాష్ట్రమైన కర్ణాటకకు రాత్రి వేళల్లో యదేశ్చంగా సాగుతున్నాయి.దీనికి అదికార పార్టి చెందిన అదినాయుడి అండ ఉంటడముతో బియ్యం వ్యాపారము ఒక మాఫియాగా మారిందని చెప్పాలి. ఒక్కొక్క లారీలో 30నుండి 40టన్నుల వరకు బియ్యాన్ని ఎగుమతి చెస్తున్నారు. నెలకు 30లారీల బియ్యము నంద్యాల నుండి బళ్లారికి ఎగుమతి అవుతున్నాయి.ఈ పేదలకు అందించే బియ్యం వారి కడపులు కొట్టి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ముఠాకు అదికార పార్టి అదినాయుడి అండగా ఉన్నాడనే అరోపనలు ఉన్నాయి..గతంలో రేషన్ షాపుల్లో బియ్యము వేసే వారు కాని వైసిపి ప్రభుత్వం వచ్చిన పిదప ఇంటి వద్దకే ఇచ్చి బియ్యము అందిస్తుండటముతో ఎంతో సంతోషించారు. కాని చాలా గ్రామాలో అసలు బియ్యం వేయడము లేదనే అరోపనలు ఉన్నాయి.ఇంటికి వద్దకు వచ్చే అటో ఎపుడు వస్తున్నాయో తెలియదు వారు వచ్చే సరి ఇళ్ల వద్ద పేదలు ఉండక పోవడముతో అవి యదావిదిగా మాఫీయా చేతుల్లోకి వెళ్లుతున్నాయి. గతంలో అయితే డీలర్లు బియ్యం వేయక పోతే ప్రశ్నించే వారు కాని ఇపుడు అలా కాదు ప్రశ్నించే హక్కు కోల్పోయారు.ఒక వేళ అటో ఎందుకు రాలేదని అడిగే మాఇష్టము అంటున్నారు. ముఖ్యంగా ఈ రేషన్ బియ్యము వస్తుందా రాలేదా అనే అడిగే అదికారులు లేరు ఒక వేళ ఉన్న వారికి అంద వలసిన మామూలు వారికి నెల వచ్చే సరికి అందుతున్నాయి. దీనికి తోడు ఎగుమతి చేసే లారీలను పోలీలు పట్టుకోరు ఎందు కంటే వారికి నెలనెల అమ్యామ్యాలు పంపుతున్నారు. ఇలా ప్రతి నెల నంద్యాల నుండి బళ్లారికి 30లారీలు ఎగుమతి అవుతున్నాయి ఇక్కడ పోలీసులకు రెవెన్యు అదికారులకు అదినాయకుడి వాటి అన్ని పోతే అ మాఫియా నాయకుడికి నెలకు రూ 20లక్షలు అదా చేస్తున్నాడనే సమాచారము .

## గర్భిణిస్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ



**పత్తికొండ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు స్కానింగ్ కొరకు వచ్చే గర్భిణి స్త్రీలకు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యురాలు కల్పన భోజనం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతినెల 9వ తేదీన గర్భిణిస్త్రీలకు,వారి వెంట వచ్చే సహాయకులకు పౌష్టికాహారం అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు దేవరగట్టు లక్ష్మి,సరోజ,వార్డు మెంబర్లు బోడ సావిత్రి,లైట్ నాగరాజు,పోచిమిరెడ్డి సేవాదళ్ సభ్యులు దూదేకొండ సేవాదళ్ సభ్యులు పెదరాయుడు,గోపాల్ పాల్గొన్నారు.

## శిల్పా మహిళా బ్యాంకు సేవలు మస్తుమస్తు

**-పేదలకు సేవలు చేయడం గొప్ప కార్యక్రమం**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** ఆ కుటుంబం నిరుపేదలకు సేవలు చేయడానికే పుట్టిందని సేవలు చేయడం అనేది ఒక గొప్పకార్యక్రమంగా భావించామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. పేద మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడాలనే సంకల్పంతో శిల్పా మహిళా సహకార్ బ్యాంకు ఏర్పాటు చేశాం. ఇప్పటికి నిరంతరంగా 25 సంవత్సరాల నుండి నిరంతరంగా బ్యాంకు నుండి వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని చెప్పారు. రుణాలు తీసుకున్న మహిళలు ఆర్థికంగా పరోక్షంగా అభివృద్ధిలో నిలదొక్కున్నారని తెలిపారు. 16 మంది మహిళలతో శ్రీకారం చుట్టి నేటికి 14 వేల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టును ప్రారంభించడం గొప్పగా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. అంతటితోనే ఊరుకోక శిల్పాసేవా సమితి నందిరైతు సమాఖ్యతో రైతున్నలకు అనేకమైన చేయూతనిచ్చిందన్నారు. తమ రాజకీయ చరిత్రలో అందరికి సమన్యాయం జరిగిందన్నారు. ప్రతి పేద మహిళ లబ్ధిపొంది ఉపాధి దిశగా అడుగులు వేస్తు తమ వ్యాపారాల్లో విజయాన్ని సాధిస్తునందుక ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.మా తండ్రి మాజీ మంత్రి నంద్యాల తాగునీటి, అండర్‌డ్రైనేజి సమస్య పరిస్కారం కొరకు రూ.50 లక్షలు అనాడు ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీకి అందజేయడం జరిగిందనానరు. అందరు బాగుండాలి అందులో మా కుటుంబం బాగుండాలని స్పష్టం చేశారు. మా కుటుంబ రాజకీయ చరిత్రలో ఏవరికి అన్యాయం, అక్రమాలు, కబ్జాలు, దౌర్జాన్యాలకు పాల్పడలేదని మేం సంపాదించిన సొమ్ములో 50 శాతం నిరుపేద ప్రజలకే ఖర్చుచేయడం జరిగిందన్నారు. నిరుపేద మహిళల వివాహా శుభకార్యాలకు కట్నం రూపంగా, ఎంతోమందికి ఇవ్వడం జరిగిందని శుభకార్యాలు నిర్వహించేందుక పద్మానందిలో డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేరుమీద కళ్యాణమండలం తక్కువ రుసుంతో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనునిత్యం మా కుటుంబం పేద ప్రజల కోసం ఎంతో కష్టాన్ని భరించి సేవలు చేస్తున్నామని తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో తెదేపా విజయఢంక మోగిస్తుంది..!

**:- ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ విజయఢంక మోగిస్తుందని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గంలోని దేవరగట్టు కొండల్లో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామిని ఆయన దర్శించుకని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు వీరభద్రగౌడ్‌కు స్వాగతం పలికి స్వామి వారికి కుంకుమార్చన,బిల్వార్చన,మహామంగళారతి తదితర విశిష్ట పూజలు చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. హంగూ,ఆర్బాటాలే తప్ప అభివృద్ధి ఎక్కడా లేదని ఎద్దేవ చేశారు. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీకి రాష్ట్ర ప్రజలే గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. వీరభద్రగౌడ్ తనయుడు,యువ నాయకులు గిరిమల్లేష్‌గౌడ్,తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొననా న్నరు.

## ఆటో డ్రైవర్స్‌కు అవగాహన సదస్సు



**నంద్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధిః** రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారులు, పోలీసుల అధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పీ రవీంధ్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆటోలను అతివేగంగా నడుపుతూ ట్రాఫిక్ నింబంధనలు పటించుకోకుండా ప్రమాదాల భారీన పడుతున్న సంఘటనలు వివరించారు. ప్రమాదాల్లో వారితో పాటు ప్రయాణికుల ప్రాణాలు కూడ పోతాయని ఇరుకుటుంబ సభ్యులకు తీరనివేదన మిగులుతుందన్నారు. ఆటో స్టాండ్‌లలో ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా ఆటోలు పార్కుచేయాలని సూచించారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను బట్టి ఆటో స్టాండ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఆటో ఫిట్‌నెస్ చూసుకోవాలి పొగ ద్వారా పొల్యూషన్ వచ్చే ఆటోలను నడుపవద్దు, పరిమితికి మించి ఆటోల్లో ఎక్కించుకోరాదని ఆటోడ్రైవర్లకు వెనుకవాహనాలు కనిపించడానికి ఆటో వెనుక ఎలాంటి ప్రకటన పోస్టర్లను అంటించరాదన్నారు. చార్జీల విషయంలో ప్రయాణికులను ఎలాంటి ఇబ్బందులు పెట్టరాదన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద ఫ్రీ లెఫ్ట్‌లను జామ్ చేయరాదన్నారు. ఆటోలకు కేటాయించబడిన రెండవ లైన్ మాత్రమే ఆటోను నడపాలి, ఆటోలు అతివేగంగా,మద్యం సేవించి నడిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడరాదని సూచించారు. ఈకార్యక్రమంలో రవాణా శాఖ ఎంవిఐ రవిశంకర్ నాయక్, ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్ బాష, 11వ వార్డు కౌన్సిలర్ తమీమ్, రెడ్‌క్రాస్ ప్రతినిధి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ఆత్మకూరు ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో గర్భతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో స్కానింగ్ కేంద్రాన్ని పరిశీలన చేశారు. ముందుగా డాక్టర్ రాయుడుతో కలసి మహిళా గర్భవతుల ఆరోగ్య జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి యోజన పథకం క్రింద ప్రతినెల 9వతేదిన గర్భవతులకు మౌళిక వైద్య సదుపాయాలు కలి ్పంచడమే లక్ష్యమని తెలిపారు. మహిళ గర్భవతులు ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి నెల అందిస్తున్న స్కానింగ్ కేంద్రం సేవలు మరువలేనివని కొనియడారు. పాములపాడు, కొత్తపల్లి, ఆత్మకూరు మండలాల పరిధిలో మహిళ గర్భవతులు అత్యధికంగా హాజరవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెడ్ సిస్టర్ వసంత, నర్సింగ్ అదికారిని సరోజిని దేవి, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## 2వేల లీటర్ల సింటెక్స్ ట్యాంక్ ప్రారంభం



**పత్తికొండ,పిబ్రవరి 9,ప్రభాతవార్త :** పట్టణంలోని పార్వతి కొండ శివాల యంకు ఎస్ రామచంద్రరెడ్డి,ఎస్ నాగరత్నమ్మలు 2వేల లీటర్ల సింటెక్స్ ట్యాంక్ అందచేశారు. శుక్రవారం దాతలు రామచంద్రారెడ్డి, నాగరత్నమ్మలను దేవాలయ కమిటీ అధ్యక్షులు బిటి రంగన్న ఆహ్వానించగా మాజీ మండల అధ్యక్షులు ఎస్ నాగరత్నమ్మ ప్రారంభించడం జరిగింది.

## శిల్పా ఏవరికి అన్యాయం చేయడు



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** శిల్పా ఏవరికి అన్యాయం చేయరని నమ్ముకుంటే రాజకీయంగా న్యాయమే జరుగుతుందని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల వాసి సిద్దం శివరాంకు ఏపీపీఎస్‌సి మెంబరుగా ప్రభుత్వం కల్పించింది. ఈనేపథ్యంలో మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేశారు. పార్టీని నమ్ముకొని పనిచేసేవారికి సముచిత స్థానం కల్పిస్తుందని బలిజ సమాజికవర్గానికి చెందిన సిద్దం శివరాంకు ఏపీపీఎస్‌సి మెంబరుగా రావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేస్తే పదవులు దానంతట అవే వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ, బిసి, మైనార్టీలకు ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్, డైరెక్టరు, డిప్యూటి సిఎం, శాసన మండలి చైర్మన్‌లుగా నియమించారని ఆయన తెలిపారు. సిద్దం శివరాం మాట్లాడుతూ మాజీ మంత్రి శిల్పా కుటుంబ ఆశీస్సులతో ఏపీపీఎస్‌సి మెంబరుగా రావడం ఎంతో సంతోషం అన్నారు. ఆయన చేసిన మేలుకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. ఈకార్య క్రమంలో జగన్‌ప్రసాద్, లాయర్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, పార్థుడు తదితరులు పాల్గొన్నారు.